రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.




దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 290 శనివారం 08-11-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-



## హైదరాబాద్ అభివృద్ధిని బ్యాడ్ బ్రదర్స్ అడ్డుకుంటున్నారు

కేంద్ర, రాష్ట్రంలో 2004-2014 మధ్య కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే భాగ్యనగరం ఎక్కువగా అభివృద్ధి చెందిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఓఆర్ఆర్(ఔటర్ రింగురోడ్డు), శంషాబాద్ ఎయిర్‌పోర్టు, మెట్రో రైలు ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిందని ఆయన గుర్తుచేశారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు.హైదరాబాద్ మునిగిపోతే చిల్లిగవ్వ కూడా కేంద్రం ఇవ్వలేదు : 2014 నుంచి కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్( భారత రాష్ట్ర సమితి) రాష్ట్రానికి చేసింది శూన్యమని రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆక్షేపించారు. 2014లో రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్న ఆయన 2023లో కేసీఆర్ తెలంగాణను రూ.8లక్షల కోట్ల అప్పుల్లో పెట్టి మళ్లీ కాంగ్రెస్‌కు అప్పగించారని ఆరోపించారు.



2లో

## వందేమాతర గేయం అన్నితరాలకు స్ఫూర్తిమంత్రం



: వందేమాతర గీతం ఒక స్వప్నం, ఒక సంకల్పం, అదొక స్ఫూర్తి మంత్రమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శుక్రవారం దిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియంలో వందేమాతర గేయం 150 ఏళ్ల స్మారకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు.వందేమాతరం గీతం అనేది దేశమాత ఆరాధన, సాధన అని ప్రధాని మోదీ అన్నారు. ఈ జాతీయ గేయం అందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుందని, ఆ శబ్దం అందరిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందని, వందేమాతరం సామూహిక గీతాలాపన ఒక అద్భుత అనుభవమన్నారు. ఒకే లయ, స్వరం, భావంతో గీతాలాపన హృదయాన్ని స్పందింపజేస్తుందని, వందేమాతరం స్మారకోత్సవాలు దేశ ప్రజలకు ప్రేరణ ఇస్తాయన్నారు. ప్రతి గీతానికి ఒక మూల భావం, సందేశం ఉంటాయని, వందేమాతరం మూల భావం భారత్ అని మోదీ చెప్పారు. భారత స్వాతంత్ర్య ఉద్యమానికి వందేమాతరం స్ఫూర్తిని అందించిందని తెలిపారు. దేశంలో జాతీయ ఐక్యతను, జాతీయతా భావనలను పెంపొందించడంలో అది కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ ఏడాది నవంబరు 7 నుంచి 2026 సంవత్సరం నవంబరు 7 వరకు దేశవ్యాప్తంగా 'వందేమాతరం' స్మారకోత్సవాలు ఘనంగా జరుగుతాయని ప్రధాని వెల్లడించారు. 'వందేమాతరం' 150 వసంతాలను పూర్తి చేసుకున్న సందర్భంగా స్మారక స్టాంపు, నాణెంను ఆయన విడుదల చేశారు."వందేమాతర గేయంలోని పదాలు మనల్ని చరిత్ర పుటల్లోకి తీసుకెళ్తాయి. అవి మన వర్తమానాన్ని కొత్త విశ్వాసంతో నింపుతాయి. మన భవిష్యత్తుకు భరోసాను ఇస్తాయి. సంకల్పిస్తే సాధించలేని లక్ష్యమంటూ ఏదీ ఉండదనే


మిగతా 2లో

## చట్టవిరుద్ధంగా అణుకార్యకలాపాలు సాగించడం పాక్‌కు అలవాటే





## లాలూ, సోనియాకు కుమారుల భవిష్యత్ గురించే ఆలోచన : అమిత్ షా

### 'అప్పటి ప్రధానికి ఉగ్రవాదంపై ప్రతి స్పందించేందుకు కూడా ధైర్యం లేదు'



బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తప్పకుండా ఘన విజయం సాధిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. నవంబర్ 11న జరిగే పోలింగ్‌లో కమలం లేదా బాణం గుర్తుపై నొక్కకపోతే జంగిల్ రాజ్ తిరిగి వస్తుందని హెచ్చరించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో నక్సల్ రహిత భారత్ వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు. నక్సల్ ప్రభావిత ప్రాంతాలైన జమయీ సహా అనేక ప్రాంతాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని గుర్తు చేశారు. జమయీ, భగల్‌పుర్‌లో నిర్వహించిన సభల్లో పాల్గొన్న ఆయన, ఆర్జేడీ, కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు."మేము గెలిస్తే కొత్త శాఖను ఏర్పాటు చేసి బిహార్‌ను వరదలు రాకుండా కాపాడేలా చర్యలు తీసుకుంటాం. అదే లాలూ కుమారుడు గెలిస్తే ఆయన అపహరణ (కిడ్నాప్) శాఖను తెరుస్తారు. గత 10 ఏళ్లలో మోదీ అనేక రోడ్లు, వంతెనలు, ఇథనాల్, చక్కెర పరిశ్రమలను తీసుకువచ్చారు. మాకు వచ్చే ఐదేళ్లు అవకాశం ఇస్తే బిహార్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మారుస్తాం. మళ్లీ ఆ జంగిల్ రాజ్ పాలనను రాష్ట్రంలో అనుమతించకూడదు. బిహార్‌లో తొలి దశ ఎన్నికలు గురువారం ముగిశాయి. ఇందులో లాలూ – రాహుల్ పార్టీ తడుచుపెట్టుకుపోతుంది. అలాగే జమయీలో కూడా వారు ఖాతా తెరవకూడదు. జిల్లాలోని నాలుగు సీట్లు ఎన్డీఏ అకౌంట్‌లో పడాలి. ఇటీవలె లాలూ కుమారుడిని ఎవరో దేశంలో ఏ ముఖ్యమంత్రి మీకు ఇష్టమని అడిగారు. దీనికి బదులిస్తూ ఆయన డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. ఆయన పార్టీ డీఎంకే బిహారీలను బీడీలతో పోల్చింది.

## అమెరికాతో పోటీగా చైనా నౌకదళం ఆధునీకరణ- భారీ యుద్ధ నౌకను ప్రారంభించిన డ్రాగన్




2

## ఢిల్లీలో ఓటేసిన బీజేపీ నేతలు బిహార్ లోనూ వేశారు: రాహుల్‌గాంధీ

-లక్షలాది మంది ఓటర్ల పేర్లు తొలగించారు!

హరియాణాలో ఎన్నికల చోరీ జరిగింది!



2

## మోదీ గొప్ప వ్యక్తి, 2026లో నా భారత పర్యటన ఉండొచ్చు: ట్రంప్

- ఆయన నాకు మిత్రుడు, మేము మాట్లాడుతుంటాం.
- నేను తప్పకుండా వెళతాను.



: అమెరికా– భారత్ మధ్య టారిఫ్ ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, తన మిత్రుడు అంటూ కొనియాడారు. అలాగే, ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసే ప్రయత్నాల్లో భాగంగా, వచ్చే ఏడాది తాను భారత్‌ను సందర్శించే అవకాశం ఉందని ట్రంప్ ప్రకటించారు. వైట్‌హౌస్‌లో శుక్రవారం ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్‌తో వాణిజ్య చర్చలపై విలేకరులు ప్రశ్నలు అడిగారు. ఈ క్రమంలో మోదీతో తన చర్చలు అద్భుతంగా సాగుతున్నాయని ట్రంప్ సమాధానం చెప్పారు.ప్రధాని మోదీ రష్యా నుంచి ఇంధన కొనుగోలును చాలా వరకు ఆపేశారు. ఆయన నాకు మిత్రుడు, మేము మాట్లాడుతుంటాం. మోదీ గొప్ప వ్యక్తి. ఆయన నాకు మిత్రుడు, ఆయన నన్ను

మిగతా 2లో

# హైదరాబాద్ అభివృద్ధిని బ్యాడ్ బ్రదర్స్ అడ్డుకుంటున్నారు

: కేంద్ర, రాష్ట్రంలో 2004-2014 మధ్య కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే భాగ్యనగరం ఎక్కువగా అభివృద్ధి చెందిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఓఆర్ఆర్(ఔటర్ రింగురోడ్డు), శంషాబాద్ ఎయిర్‌పోర్టు, మెట్రో రైలు ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిందని ఆయన గుర్తుచేశారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ మునిగిపోతే చిల్లిగవ్వ కూడా కేంద్రం ఇవ్వలేదు : 2014 నుంచి కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్( భారత రాష్ట్ర సమితి) రాష్ట్రానికి చేసింది శూన్యమని రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆక్షేపించారు. 2014లో రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్న ఆయన 2023లో కేసీఆర్ తెలంగాణను రూ.8లక్షల కోట్ల అప్పుల్లో పెట్టి మళ్లీ కాంగ్రెస్‌కు అప్పగించారని ఆరోపించారు.

హైదరాబాద్‌కు యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన ఐటీఐఆర్‌ను రద్దు చేసింది ఎవరు? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఐటీఐఆర్ కూడా మంజూరు చేసి ఉంటే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది ఉండేదన్నారు. వరదలు వచ్చి హైదరాబాద్ మునిగిపోతే కేంద్రం చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి వరద సాయంగా రూపాయి కూడా తేలేదని ధ్వజమెత్తారు.

వాటివల్ల ఏమైనా ఉపయోగం ఉందా? : బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం, సచివాలయం, కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రగతి భవన్ నిర్మించారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కుమారుడిని సీఎంను చేయాలని, వాస్తు సరిగా లేదని బాగున్న సచివాలయాన్ని కూలగొట్టి కొత్తది నిర్మించారని ఆరోపించారు. పేద ప్రజలకు ఆ సచివాలయం వల్ల ఏమైనా ఉపయోగం ఉందా? అని ప్రశ్నించారు. కొత్త ఉద్యోగాలు ఏమైనా వచ్చాయా? ప్రతిపక్షాలు, మీడియా ప్రతినిధులపై నిఘా పెట్టేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశారని ఆక్షేపించారు.

ఎవరికీ అనుమతి లేని విలాసవంతమైన భవనాలు మాత్రమే నిర్మించారని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. రైతు కోసమని కట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లకే కూలిందని మండిపడ్డారు. పదేళ్లలో మెట్రో రైలును కొత్తగా కిలోమీటరు కూడా పొడిగించలేదన్న ఆయన మంజూరైన పాతబస్తీ మెట్రోను కూడా పక్కకు పెట్టారని విమర్శించారు. మెట్రో నిర్మించిన ఎల్ అండ్‌టీ నష్టాలకు కూడా భారత రాష్ట్ర సమితే కారణమని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

వారిద్దరినీ బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారు : '2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు కావస్తోంది. భవిష్యత్ ప్రణాళికలు ఎలా ఉండాలనే దానిపై విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. మెట్రో విస్తరణకు రూ.43వేల కోట్లతో ప్రణాళికలు కేంద్రానికి ఇచ్చాం. ఆనాడు హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం కొట్లాడిన శశిధర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డిని హైదరాబాద్ బ్రదర్స్ అనే వాళ్లు. నేడు హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్న కిషన్‌రెడ్డి, కేటీఆర్ లను బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారు. వీరిద్దరూ కలిసి మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్‌సిటీని అడ్డుకుంటున్నారు. గోదావరి జలాలు 20 టీఎంసీలు హైదరాబాద్‌కు తేవాలని ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు' అని రేవంత్ రెడ్డి విమర్శించారు.

అడ్డంకులు సృష్టిస్తున్నారు : హైదరాబాద్ నగరంలో నిర్మించాలనుకున్న పైవంతెనలు, అండర్ పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లకు అడ్డంకులు సృష్టిస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. 30 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న కంటోన్మెంట్ నుంచి శామీర్‌పేట, మేడ్చల్‌కు ఎలివేటెడ్ కారిడార్లకు అప్రూవల్ తెచ్చి రూ.5,000 కోట్లతో పనులు ప్రారంభించామన్నారు. ఉత్తర తెలంగాణ మొత్తం ఈ రెండు ఎలివేటెడ్ కారిడార్లపైనే ఆధారపడి ఉందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ వాటి అనుమతులకు ప్రయత్నం చేయలేదని విమర్శించారు. వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చామన్నారు. అదనంగా కొత్తగూడెం, రామగుండం విమానాశ్రయాలకు ప్రయత్నాలు చేస్తున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు.

'కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తర్వాత మొదటి ఆరు నెలలు సార్వత్రిక ఎన్నికలతో గడిచిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల్లో పనిచేసింది ఏడాదిన్నర మాత్రమే. ఏడాదిన్నరలోనే రాష్ట్రానికి రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. రూ.లక్ష కోట్ల ఆదాయం వచ్చే ఓఆర్ఆర్‌ను(ఔటర్ రింగురోడ్డు) కేవలం రూ.7వేల కోట్లకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అమ్ముకుంది. చెరువుల్లోని కబ్జాలను తొలగించి పునరుద్ధరిస్తే దానిపై రాజకీయం చేస్తున్నారు. ప్రజలను ఓటు అడుగుతున్నా మీ ఓటు ద్వారా హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం' అని రేవంత్ రెడ్డి అన్నారు.

# దిల్లీలో ఓటేసిన బీజేపీ నేతలు బిహార్‌లోనూ వేశారు: రాహుల్‌గాంధీ

: దిల్లీలో ఓటు వినియోగించుకున్న బీజేపీ నేతలు, బిహార్ తొలివిడత అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఓటు వేశారని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. బిహార్‌లోని బాంకా జిల్లాలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాహుల్ హరియాణాలోని 2 కోట్ల ఓటర్లలో 29 లక్షలు నకిలీవని పునరుద్ఘాటించారు. ఇదే తరహాలో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లోనూ చేశారన్నారు. ప్రస్తుతం బిహార్‌లో ఓట్ల చోరీకి యత్నిస్తున్నారని ఆరోపించారు. తన ఆరోపణలను ఈసీ సైతం ఖండించడం లేదని రాహుల్ గాంధీ తెలిపారు. బిహార్ ప్రజలు ఈ తరహా ఓట్ల చోరీని అనుమతించరని తనకు తెలుసన్నారు. ఎన్‌డీఏ సర్కార్ సమస్యలపై యువత ప్రశ్నించకుండా వారిని దారి మళ్లిస్తూ సోషల్‌మీడియా రీల్స్‌లో ముంచుతోందని రాహుల్‌గాంధీ ఆక్షేపించారు.

హరియాణాలో ఎన్నికల చోరీ జరిగింది!

ఎన్నికలను తారుమారు చేయడం ద్వారా నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యారని రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఆ విషయం నిరూపిస్తానని ఆయన పేర్కొన్నారు. మరోవైపు హరియాణా ఎన్నికల గురించి ప్రస్తావిస్తూ అక్కడ ఎన్నికల చోరీ జరిగిందన్నారు. నకిలీ ఓటు, నకిలీ ఫొటోపై తాను చేసిన ఆరోపణలకు ఎన్నికల సంఘం నుంచి ఎటువంటి స్పందన రాలేదని పేర్కొన్నారు. అదేవిధంగా బ్రెజీలియన్ మోడల్ ఫొటోతో ఓటింగ్ ఎలా జరిగిందని రాహుల్ ప్రశ్నించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలతో కలిసి ఎన్నికల ఫలితాలను ఈసీ తారుమారు చేస్తోందని, ఇది రాజ్యాంగాన్ని అతిక్రమించడమేనని దుయ్యబట్టారు. రాజ్యాంగం ఒక మనిషికి ఒక ఓటు హక్కును మాత్రమే కల్పించిందని, కానీ హరియాణాలో మాత్రం అందుకు విరుద్ధంగా జరిగిందని ఆరోపించారు. హరియాణాలో 2 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. పోలింగ్ జాబితాలో 25 లక్షలకు పైగా ఓట్లు నకిలీవని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లోనూ ఇదే జరిగిందని వ్యాఖ్యానించారు. ఇప్పుడు బిహార్‌లో కూడా అదే చేయబోతున్నారని అనుమానం వ్యక్తం చేశారు. బిహార్‌లో లక్షలాది మంది కాంగ్రెస్, మహాగఠ్ బంధన్ ఓటర్ల పేర్లు తొలగించి, వాటిస్థానంలో నకిలీ ఓట్లు జత చేశారని ఆరోపించారు.

ఇదిలా ఉండగా బిహార్‌లో గురువారం జరిగిన తొలివిడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. బిహార్ రాష్ట్ర చరిత్రలోనే ఇప్పటివరకు అత్యధికంగా 64.66 శాతం పోలింగ్ నమోదైంది. 18 జిల్లాల్లో 121 స్థానాలకు గానూ పోలింగ్ ప్రక్రియ జరిగింది. రెండో దశ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్11న జరగనున్నాయి. ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరగనుంది. అధికార పార్టీ ఎన్‌డీఏ మరోసారి అధికారాన్ని నిలుపుకోవాలని చూస్తుండగా, విపక్ష మహాగఠ్‌బంధన్ కూడాతిరిగి అధికారంలోకి రావాలని చూస్తోంది. మరో జన్‌సురాజ్ పార్టీ కూడా 200 కంటే ఎక్కువ స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తూ ఎన్నికల బరిలోకి దిగింది. దీంతో ఎవరు గెలువనున్నారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# మోదీ గొప్ప వ్యక్తి, 2026లో నా భారత పర్యటన ఉండొచ్చు: ట్రంప్

అక్కడికి రావాలని ఆహ్వానించారు. నేను తప్పకుండా వెళతాను. పర్యటనను ఖరారు చేస్తాం – డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు

తాను భారత్‌కు వెళతానని ట్రంప్ చెప్పిన నేపథ్యంలో వచ్చే ఏడాది వెళ్లే అవకాశం ఉందా? అని విలేకరులు అడిగారు. దీనికి ట్రంప్ బదిలిస్తూ ' అవును, వచ్చే ఏడాది ఉండొచ్చు' అని సమాధానం చెప్పారు. వాస్తవానికి భారత్‌లో జరగాల్సిన క్వాడ్ మీటింగ్‌కు ట్రంప్ రావాల్సి ఉంది. అయితే ట్రంప్ ఇకపై క్వాడ్ సమ్మిట్ కోసం భారత్‌కి రాకపోవచ్చని
న్యూయార్క్ టైమ్స్
ఈ ఏడాది ఆగస్టులో ఒక వ్యాసంలో పేర్కొంది. భారత్‌తో వాణిజ్య సుంకాల (టారిఫ్) వివాదాల నేపథ్యంలో ఆ ప్రయాణాన్ని వాయిదా వేసినట్లు ఆ రిపోర్ట్ తెలియజేసింది. అయితే ట్రంప్ తాజాగా చేసిన వ్యాఖ్యలు రెండు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ సానుకూల దిశలో సాగుతున్నాయనే సంకేతంగా భావించవచ్చు.

ప్రస్తుతం భారత్ – అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కీలక దశలో ఉన్నాయి. ఈ క్రమంలో ట్రంప్ నుంచి ఇలాంటి కామెంట్స్ రావడం ప్రాధాన్యత సంతరించుకొన్నది. రష్యా చమురును భారత్ కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో అమెరికా అదనంగా 25 శాతం సుంకాలని విధించిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో రష్యాను ఆర్థికంగా ఒంటరి చేయాలని భారత్‌పై ట్రంప్ అదనపు సుంకాలను విధించారు.అయితే, తాజాగా భారత్ రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లను తగ్గించుకోవాలని నిర్ణయించినట్లు ఇటీవల ట్రంప్ స్వయంగా ప్రకటించారు. అంతేకాకుండా, ఆగిపోయిన వాణిజ్య చర్చలు కూడా ఫలప్రదంగా సాగుతున్నట్లు వెల్లడించారు. దీపావళి రోజు కూడా మోదీకి కాల్ చేసి ట్రంప్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు రష్యా చమురు కొనుగోలు, వాణిజ్యంపై చర్చించినట్లు ట్రంప్ మరోసారి పునరుద్ఘాటించారు. వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కూడా దీనిపై క్లారిటీ ఇచ్చారు. అధ్యక్షుడు ట్రంప్ భారత్-అమెరికా సంబంధాలపై సానుకూలంగా ఉన్నారని, వైట్‌హౌస్‌లో జరిగిన దీపావళి వేడుకల సందర్భంగా ప్రధాని మోదీతో నేరుగా మాట్లాడారని ధృవీకరించారు.అయితే రష్యా నుంచి భారత్ ఇంధన కొనుగోళ్లను తగ్గించుకుంటుందన్న ట్రంప్ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ నెల ప్రారంభంలో స్పందించింది. తమ దేశం ఇంధన విధాన నిర్ణయాలు జాతీయ ప్రయోజనాలు, వినియోగదారుల సంక్షేమం ఆధారంగా మాత్రమే ఉంటాయని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.

# చట్టవిరుద్ధంగా అణుకార్యకలాపాలు సాగించడం పాక్‌కు అలవాటే: భారత్

ప్రపంచంలో అణ్వాయుధాలను పరీక్షిస్తున్న దేశాల్లో పాకిస్థాన్ కూడా ఉందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలను నిశితంగా పరిశీలిస్తున్నామని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. రహస్యంగా, చట్టవిరుద్ధంగా అణు కార్యకలాపాలు కొనసాగించడంలో పాక్‌కు దశాబ్దాల చరిత్ర ఉందని పేర్కొంది. స్మగ్లింగ్, ఎగుమతి నియంత్రణ ఉల్లంఘనలు, రహస్య భాగస్వామ్యాలు దశాబ్దాలుగా పాకిస్థాన్‌కు అలవాటేనని, ఏక్యూ ఖాన్ నెట్‌వర్క్ విస్తరణ చుట్టూ ఇది కేంద్రీకృతమైందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ఈ అంశాలను అంతర్జాతీయ సమాజం దృష్టికి భారత్ ఎల్లప్పుడూ తీసుకెళ్తూనే ఉంటుందని తెలిపారు."రహస్యంగా, చట్టవిరుద్ధంగా అణు కార్యక్రమాలను కొనసాగించడం పాకిస్థాన్ చరిత్రలోనే ఉంది. స్మగ్లింగ్, ఎగుమతి నియంత్రణ ఉల్లంఘనలు, రహస్యం భాగస్వామ్యాలు, ఏక్యూ ఖాన్ నెట్‌వర్క్ విస్తరణ దశాబ్దాలుగా పాకిస్థాన్‌కు అలవాటే. ఈ అంశాలను అంతర్జాతీయ సమాజం దృష్టికి భారత్ తీసుకెళ్తుంది. పాకిస్థాన్ అణు పరీక్షలు కొనసాగిస్తుందని ట్రంప్ చేసిన వ్యాఖ్యలను మేము పరిశీలిస్తున్నాం."
– రణధీర్ జైశ్వాల్, విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి

కాగా, 2026 భారత్‌లో పర్యటిస్తానని డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన గురించి అడిగిన ప్రశ్నకు స్పందించిన జైశ్వాల్, దీనిపై ప్రస్తుతానికి తమకు ఎటువంటి సమాచారం లేదన్నారు. గత ఆదివారం ఓ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో డొనాల్డ్ ట్రంప్, అమెరికా మళ్లీ అణుపరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. అంతేకాదు పాకిస్థాన్, ఉత్తర కొరియా సహా అనేక దేశాలు భూగర్భ అణుపరీక్షలు చేస్తున్నాయని పేర్కొన్నారు."అమెరికా గత మూడు దశాబ్దాలకు పైగా అణు పరీక్షలకు దూరంగా ఉంది. అయితే ప్రస్తుతం ఉత్తర కొరియా, పాకిస్థాన్ సహా అనేక దేశాలు భూగర్భ అణుపరీక్షలు కొనసాగిస్తున్నాయి. వారు భూగర్భంలో పరీక్షలు చేస్తున్నారు కనుక అక్కడ ఏం జరుగుతోందో ప్రజలకు తెలియదు. కేవలం వారు కొన్ని ప్రకంపనాలు వచ్చినట్లు ఫీల్ కాగలరు. రష్యా, చైనా లాంటి మరిన్ని దేశాలు కూడా బహిరంగ చర్చలకు దూరంగా ఉండి, రహస్యంగా అణు పరీక్షలు నిర్వహిస్తున్నాయి. అందుకే మేము కూడా అణు పరీక్షలు చేయాలని నిర్ణయించాం" అని ట్రంప్ పేర్కొన్నారు.
అయితే ట్రంప్ వాదనను పాకిస్థాన్ తోసిపుచ్చింది. "అణు పరీక్షలు నిర్వహించిన మొదటి దేశం పాకిస్థాన్ కాదు. అలాగే వాటిని తిరిగి ప్రారంభించే మొదటి దేశంగా పాక్ ఉండదు" అని తమ రహస్య అణుకార్యకలాపాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేసింది.
మరోవైపు భారత్‌ను ఎదుర్కోవడమే లక్ష్యంగా పాకిస్థాన్ అణ్వస్త్రాలను తయారు చేసుకుందని మాజీ సీఐఏ అధికారి రిచర్డ్ బార్లో తెలిపారు. అయితే పాక్ అణు కార్యక్రమాల రూపశిల్పి అబ్దుల్ ఖదీర్ ఖాన్ (ఏక్యూ ఖాన్) మాత్రం ఈ న్యూక్లియర్ బాంబ్ సాంకేతికతను పాక్ తో పాటు, ఇరాన్ సహా ఇస్లామిక్ దేశాలు అన్నింటికీ అందించాలని భావించారని బార్లో పేర్కొన్నారు. ఇదే ఇప్పుడు ఇస్లామిక్ బాంబ్‌గా పరిణామం చెందిందని ఆయన పేర్కొన్నారు. 1980ల్లో పాక్ రహస్య అణ్వస్త్ర కార్యకలాపాలు నిర్వహించింది.

## వందేమాతర గేయం అన్నితరాలకు స్ఫూర్తిమంత్రం-150 ఏళ్ల స్మారకోత్సవాల్లో ప్రధాని మోదీ

ధైర్యాన్ని భారతీయులకు వందేమాతరం ప్రసాదిస్తుంది. నవంబరు 7 ఒక చారిత్రక దినోత్సవం. ఎందుకంటే మనం వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలను ఈరోజే ప్రారంభిస్తున్నాం. దీనికి సంబంధించి నిర్వహించబోయే కార్యక్రమాలు కోట్లాది మంది భారతీయుల్లో కొత్త శక్తిని నింపుతాయి. ఈ గొప్ప సందర్భాన్ని పురస్కరించుకొని నా తరఫున ప్రతీ భారతీయుడికి శుభాకాంక్షలు. వందేమాతర గేయంలోని ఆశయాల సాధన కోసం ప్రాణాలను త్యాగం చేసిన లక్షలాది మంది స్వాతంత్ర్య పోరాట యోధులకు నా శ్రద్ధాంజలి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ఇందిరాగాంధీ స్టేడియం వేదికగా సభికులతో కలిసి ప్రధాని మోదీ 'వందేమాతరం' పూర్తి గేయాన్ని ఆలపించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెఖావత్, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ సక్సేనా, దిల్లీ సీఎం రేఖా గుప్తా తదితరులు పాల్గొన్నారు. కేంద్రంలోని ఎన్‌డీఏ సర్కారు వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఉత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించనున్న కార్యక్రమాల్లోనూ 'వందేమాతరం' పూర్తి గేయాన్ని ఆలపించనున్నారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నిర్వహించనున్న ఈ వేడుకల్లో యువతను పెద్దసంఖ్యలో భాగం చేయనున్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంపై వందేమాతర గేయం ప్రభావాన్ని ప్రజలకు తెలియజేయనున్నారు.'వందేమాతరం' గేయాన్ని 1875 సంవత్సరంలో బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ సంస్కృత భాషలో రాశారు. 1882లో 'ఆనంద్ మఠ్' పేరుతో ప్రచురితమైన ఆయన నవలలో ఈ గేయాన్ని పొందుపరిచారు. అప్పట్లో భారత జాతీయతా వాదాన్ని వ్యక్తం చేసే ప్రతీకగా ఈ గేయం నిలిచింది. భారత స్వాతంత్ర్య పోరాటానికి ఈ గేయం ఊపిరులు ఊదింది. భారత మాతను ఒక దేవతలా అభివర్ణిస్తూ, కీర్తిస్తూ ఈ గేయాన్ని బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ రాశారు. దీనివల్ల ఆనాడు భారతీయుల్లో దేశభక్తి భావం పెరిగింది. స్వాతంత్ర్య పోరాట ఉద్యమంలో పాల్గొనే వారి సంఖ్య పెరిగింది.ఆర్జేడీ నేతలకు లక్ష కోట్లలో ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా తెలియదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్‌కు ఘోర ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. కూటమికి సారథ్యం వహిస్తున్న %=జీఙ% మూడు దశాబ్దాలకుపైగా తాను గెలవని స్థానాలను కాంగ్రెస్‌కు కేటాయించిందన్నారు. పాయింట్ బ్లాంక్‌లో గన్ పెట్టి సీఎం పదవిని లాలు పార్టీ తస్కరించిందని ప్రధాని ఆరోపించారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఔరంగాబాద్ సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, కాంగ్రెస్, ఆర్జేడీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. %జవీ% నీతీశ్‌కుమార్ ప్రభుత్వం పనిచేయకుండా గత %ఖూూ% సర్కార్ అడ్డుకుందని విమర్శించారు. నరేంద్ర- నీతీశ్ ట్రాక్ రికార్డ్‌పై బిహార్ ప్రజలకు నమ్మకం ఉందనే విషయం తొలి దశ ఎన్నికల్లో రికార్డ్ స్థాయిలో ఓటింగ్‌తో అర్థమవుతుందని అభిప్రాయపడ్డారు. సీఎం నీతీశ్ కుమార్ నేతృత్వంలోనే బిహార్‌లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు."మోదీ-నీతీశ్ ట్రాక్ రికార్డులపై బిహార్ ప్రజలకు నమ్మకం ఉంది. నేను హామీ ఇచ్చిన పనులన్నీ పూర్తి చేస్తాను. 500 ఏళ్లుగా అన్యాయానికి గురవుతున్న అయోధ్యలో ఈరోజు రామమందిరం నిర్మాణం పూర్తి అయ్యింది. ఆర్టికల్ 370ను రద్దు చేశాం. బిహార్ గడ్డపై నిలబడి పహల్గాం ఉగ్రదాడి కారకులను శిక్షిస్తామని చెప్పాను. ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్‌తో ఏం జరిగిందో మీ అందరికీ తెలుసు. ఆర్జేడీ అసత్య వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోంది. ఆ పార్టీ హామీలపై కాంగ్రెస్‌కే నమ్మకం లేదు. అందువల్ల ఆర్జేడీ ఎన్నికల ప్రణాళిక గురించి కాంగ్రెస్ మాట్లాడమే లేదు. మీకు తెలుసా? ఈ 11 ఏళ్లలో సైనిక కుటుంబాలకు ఎన్ని డబ్బులు అందాయో అంచనా వేయగలరా? వన్ ర్యాంక్ వన్ పింఛన్ ద్వారా లక్ష కోట్లు ఇచ్చాం. ఆర్జేడీ నేతలకు ఒకటి తర్వాత ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా అర్థంకాదు. కానీ కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు రూ.500 కోట్లు మాత్రమే ఇచ్చామని అసత్యాలు చెబుతున్నారు.""బిహార్ కాంగ్రెస్ అధ్యక్షుడిని ఆర్జేడీ అవమానించింది. గత 35-40 ఏళ్లలో గెలవని స్థానాలను కాంగ్రెస్‌కు కేటాయించింది. పాయింట్ బ్లాంక్‌లో గన్ పెట్టి సీఎం పదవిని లాలు పార్టీ తస్కరించింది. ఇప్పుడు కూడా అనేక స్థానాల్లో కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీ పోటీ పడుతున్నాయి. వారి సహచరులు వారే వెన్నుపోటు పొడుస్తున్నారు. అలాంటి వారు మీకు మంచి చేస్తారా? కాంగ్రెస్, ఆర్జేడీ కేవలం అవమానం, వేధింపులతోనే రాజకీయం చేస్తుంది. కాంగ్రెస్ రాజ కుటుంబం ఛాతి మైయా పూజను డ్రామా అన్నారు. మహా కుంభమేళాను అనవసరమని చెప్పారు. మనం చేసే ప్రతీ పండగలతో వారు ఇబ్బందులకు గురవుతారు. మన విశ్వాసాలను ఈ రాజకుంటుంబీకులు అవమానిస్తూనే ఉంటారు. ఇలాంటి వారికి నవంబర్ 11న జరిగే పోలింగ్‌లో మీ ఓటుతో గట్టి బదులు చెప్పాలి. ఇప్పటికే కాంగ్రెస్ ఓటమికి కారణాల కోసం వెతుకులాడుతోంది. అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

## అమెరికాతో పోటీగా చైనా నౌకదళం ఆధునీకరణ- భారీ యుద్ధ నౌకను ప్రారంభించిన డ్రాగన్

అమెరికాతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ తన నౌకాదళాన్ని ఆధునీకరించే చర్యలను చైనా వేగవంతం చేసింది. అత్యంత అధునాతన విమాన వాహక నౌక ఫుజియాన్‌ను చైనా ప్రారంభించింది. అమెరికా నౌకాదళంతో పోటీపడేలా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఫుజియాన్ విమాన వాహకనౌకను నిర్మించింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఫుజియాన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. మరింత అధునాతనంగా నాల్గో విమాన వాహన నౌకను చైనా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ నివేదిక ప్రకారం అమెరికా వద్ద 219 యుద్ధ నౌకలు ఉండగా చైనా 234 యుద్ధనౌకలతో ప్రపంచంలోనే అతిపెద్ద నౌకా ఆపరేటింగ్ ఫ్లీట్‌గా గుర్తింపు పొందింది.
అమెరికా విమాన వాహకనౌక %ఖూూ% గెరాల్డ్ ఆర్.ఫోర్డ్‌లో వాడిన ఎలక్ట్రోమ్యాగ్నటిక్ ఎయిర్‌క్రాఫ్ట్ లాంచ్ సిస్టం కలిగిన ఫుజియాన్-3విమాన వాహకనౌకను డ్రాగన్ కమిషన్ చేసింది. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన విమాన వాహక నౌక జలప్రవేశం, జెండా బహూకరణ కార్యక్రమంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పాల్గొన్నారు. సన్యా సిటీ ఓడరేవులో జరిగిన ఈ కార్యక్రమంలో పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ, చైనా నౌకాదళం, విమాన వాహకనౌక యూనిట్ సహా 2వేల మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఫుజియాన్ కెప్టెన్‌కు మిలిటరీ జెండాను బహూకరించారు. ఈ కార్యక్రమం తర్వాత జిన్‌పింగ్ విమాన వాహకనౌకను పరిశీలించారు. విమాన వాహకనౌక పనితీరు, దాని సామర్థ్యాలను నౌకాదళం అధికారులు ఆయనకు వివరించారు. యుద్ధ సామర్థ్యం పెంపు కోసం వృత్తిపరమైన నైపుణ్యాలు పెంచుకుంటూనే ఉండాలని విమాన వాహకనౌక సిబ్బందికి జిన్‌పింగ్ ఉద్బోధించారు.ఫుజియాన్ జలప్రవేశంతో చైనా వద్ద విమాన వాహక నౌకల సంఖ్య మూడుకు చేరింది. ఎలక్ట్రో మ్యాగ్నటిక్ సామర్థ్యం కలిగిన ఈ విమాన వాహక నౌకను పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించింది. 2022 జూన్‌లో ఫుజియాన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన చైనా, దానికి తూర్పుతీరంలోని ఫుజియాన్ ప్రావిన్స్ పేరు పెట్టింది. 316 మీటర్ల పొడవు, 80 వేల టన్నుల బరువు కలిగిన ఫుజియాన్‌కు దాదాపు 50 విమానాలను మోసే సామర్థ్యం ఉంది. చైనా వద్ద ఉన్న మూడో అత్యంత అధునాతన యుద్ధనౌక ఫుజియాన్‌లో విద్యుత్ అయస్కాంత ఆధారిత వ్యవస్థ ఎమాల్స్‌ను వినియోగించారు. దీన్ని తైవాన్ జలసంధి లేదా వివాదాస్పద దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో మోహరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.అంతర్జాతీయ నివేదిక ప్రకారం అమెరికా వద్ద 219 యుద్ధ నౌకలు ఉండగా, చైనా 234 యుద్ధ నౌకలతో ప్రపంచంలోనే అతి పెద్ద నౌకా ఆపరేటింగ్ ఫ్లీట్‌గా గుర్తింపు పొందింది. నాల్గో విమాన వాహక నౌకను చైనా తయారు చేస్తున్నట్లు సమాచారం. అందులో ఎమాల్స్ సాంకేతికతతోపాటు అణు సామర్థ్యం కలిగి ఉండేలా బీజింగ్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

## పోంచి ఉన్న ప్రమాదం నర్సింహులపేట నుండి పడమటిగూడెం రోడ్డు మార్గం



తొలి సమయం నర్సింహులపేట నవంబర్ 7 : నర్సింహులపేట నుంచి పడమటి గూడెం వెళ్లే రోడ్డు మార్గం నుండి నిత్యం ప్రజలు ఆ దారి గుండా రవాణా చేస్తుంటారు, అలాగే స్కూల్ పిల్లలు కాలేజ్ పిల్లలు ,చిరూ వ్యాపారులు, కూలీలు, మండల ఆఫీసు కు వచ్చే వారూ, ఉంటారు, ప్రజలు ఆ మార్గం గుండా తొర్రుర్ ,మరియు దంతాలపల్లి ,వరంగల్ ,సూర్యాపేట ప్రయాణం చేస్తుంటారు , నర్సింహులపేట నుండి దంతాలపల్లి వెళ్ళాలి అంటే ఆ రోడ్డు మార్గం తక్కువ కిలో మీటర్స్ ఉండడం వల్ల ఆ మార్గం షార్ట్ కట్ మార్గం సమయం సేవ్ చేయవచ్చు కనుక పడమటిగూడెం రోడ్డు ద్వారా ప్రయాణం సాగిస్తున్నారు, కనుక ప్రజలు నిత్యం రవాణా సాగుతోంది వాహనాలు బైక్స్ వెళుతుంటాయి ఆక్సిడెంట్ జరుగుతాయి ,ఆ రోడ్డు మార్గం లో రోడ్డు కనిపించకుండ చెట్లు ఉన్నాయి, మరియు ఎక్కువ మూల మార్గలు ఉన్నాయి, కనుక ఆక్సిడెంట్ జరిగే ప్రమాదం ఉంది, కనుక %=ఒదీ% రోడ్డు అధికారులు స్పందించి చెట్లను తొలగించగలని ప్రజలు కోరుతున్నారు, మరియు మూల తిరిగే మార్గంలో స్పీడ్ బేకర్స్ ,ప్రమాదం ఉన్న బోడ్స్ పెట్టాలని కోరుతున్నారు,ప్రమాదం జరగకుండా, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక వ్యాపారుల లోకల్ నాన్ లోకల్ ఘర్షణ ,చూసి చూడనట్టు చూస్తున్న అధికారులు

తొలి సమయం నర్సింహులపేట నవంబర్ 7 : నర్సింహులపేట మండల అకేరు వాగు గుండా ఇసుక అక్రమంగా తరలిసున్నారు, కౌసల్యదేవి పల్లి ,రామన్నగూడెం, జయపురం, ఫకీరు తండా ,బొడ్డు తండా,గుండా నిత్యం ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు, మరియు వారిలో వారు లోకల్ మరియు నాన్ లోకల్ అని వారి లో వారు ఘర్షణలు పడుతున్నారు. అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారు ,ఇప్పటికైన అధికారులు తక్షణమే అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణా చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు...

## డ్రగ్స్ పై యుద్ధంలో ప్రజలు భాగస్వాములు కావాలి-డి.ఎస్.పి చంద్రభాను.






తొలి సమయం, ఇల్లందునవంబర్, 07.జిల్లా ఎస్పీ బి రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, 2కె రన్ పరుగులో ఇల్లందులో ఉన్న యువత దాదాపు 600 మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 2కె రన్ కార్యక్రమాన్ని ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్రబాను జండా ఊపి ప్రారంభించడం జరిగింది.ఈ పరుగు స్థానిక జెకె గ్రౌండ్ నుంచి ప్రారంభమై పట్టణంలోని ప్రధాన కూడళ్ల నందు తిరుగుతూ జగదాంబ సెంటర్ వరకు పూర్తయింది.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఈరోజు ఉదయం 2కే రన్ లో ఉత్సాహంగా పాల్గొనడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు.

నేటి యువత చెడు సవాసాలకు అలవాటు పడకుండా చూసుకోవాలని, ముఖ్యంగా గాంజా, డ్రగ్స్ కు అలవాటు పడి వారి బంగారు జీవితాలను పాడు చేసుకుంటున్నారు ఈ మత్తుకు అలవాటు పడి అవి కొనడానికి డబ్బులు లేక వారు ఏ నేరాల కైనా తెగిస్తున్నారు. రాత్రి సమయాలలో అనవసరంగా తిరగరాదని, ఈవిటీజింగ్ ,మరియు మహిళలను వేధించడం లాంటివి నిర్వహించకూడదని .గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజలు సమాజంలో శాంతి భద్రతలను ప్రజల ధన ,మాన ,ప్రాణ రక్షణకు పోలీసు యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తున్నదని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పి చంద్రబాను , బత్తుల సత్యనారాయణ ,ఎల్ రవీందర్ ,ఎస్సైలు హసీనా, నాగుల మీరా,రాజేందర్ ,శ్రీనివాసరెడ్డి , ఏఎస్ఐ లు , హెడ్ కానిస్టేబుల్ తో పాటు పోలీసు సిబ్బంది ,యువత ముఖ్యంగా స్పోర్ట్స్ విద్యార్థినిలు పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి డిఎస్పి చంద్రభాను అభినందనలు తెలియజేశారు.

### హోమ్ గార్డ్ అదృశ్యం...




తొలి సమయం, మహబూబాబాద్ నవంబర్ 7 :మహబూబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న ఈసాల రమేష్ వయస్సు 36 తండ్రి బాలయ్య అనే హోమ్ గార్డ్ అదృశ్యం అయిన సంఘటన చోటుచేసుకుంది. అదృశ్యం అయిన హోంగార్డ్ కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, అక్టోబర్ నెలమొత్తంగా 21 రమేష్ రోజులు విధులకు హాజరు కాలేదు అక్టోబర్ 27 తారీఖున హోమ్ గార్డ్ కుటుంబ సభ్యులకు హోమ్ గార్డ్ కనిపించడంలేదు అని పోలీస్ లు తెలియ జేశారు, సమాచారం తెలిసిన వెంటనే హోమ్ గార్డ్ కుటుంబ సభ్యులు మానుకోట టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసారన్నారు,వివరాలు తెలువనున్నాయి.

# తొర్రూర్ పట్టణంలోని అమ్మ హాస్పిటల్, ఇమేజ్ సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ...

**హాస్పిటల్ రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ ధరల పట్టిక, హాస్పిటల్ లో పనిచేసే డాక్టర్స్ వివరాలు అందుబాటులో ఉంచాలని ఆదేశాలు..**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్**





మహబూబాబాద్, నవంబర్.07శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణంలోని అమ్మ హాస్పిటల్, ఇమేజ్ సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అత్యవసర సేవలకి సంబంధించిన ఫోన్ నంబర్స్ ని, వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను, ఆసుపత్రులలో పనిచెయు డాక్టర్ ల వివరాలు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పిసిపిఎన్‌డిటి సర్టిఫికేట్ లను కూడా అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, అలాగే ఫైర్ కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు. పనిచేయు సిబ్బంది యొక్క వివరాలను, వారి యొక్క అర్హత సర్టిఫికెట్ ల ను ఆసుపత్రులలో వుంచాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్ లను కానీ మార్చినట్లయితే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని అన్నారు.

విదేశాలలో ఎంబిబిఎస్ చదువుకొని వచ్చిన వారు భారత ప్రభుత్వం వారు నిర్వహించే అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందాలని, అంతేకాకుండా వారి డిగ్రీలు ఎంబిబిఎస్ కు మాత్రమే సమానమని ఎం.డి అని రాసుకోకూడదని ఒకవేళ ఎవరైనా అలా రాసి ప్రజలను తప్పుధోవ పట్టిస్తే వారిపైన క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్ల వారు ప్రతి నెల 5వ తేదీ లోపు ఫామ్ ఎఫ్ లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలని, సరియైన విధంగా పూర్తిచేయాలని అదేవిధంగా వాటిని ప్రతిరోజూ పి సి పి ఎన్ డి పి వెబ్సైట్లో ఆన్లైన్ చేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు ఎవరైనా నిబంధనలను అతిక్రమించిన వారిపై పిసిపి ఎన్డిటి చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.ఈ తనిఖీలో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెచ్ ఈ ఓ కె.ఎల్. ఎన్ స్వామి తదితరులు పాల్గొన్నారు

# సైన్స్ పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలి



తొలిసమయం:ఇనుగుర్తి, నవంబర్ 07:- జనవిజ్ఞాన వేదిక ఇనుగుర్తి మండల అద్యక్షుడు దార్ల భాస్కర్

- ఇనుగుర్తిలో ఉత్సాహంగా పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్
- ఈనెల 21న మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వాహణ

విద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలి, సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని జన విజ్ఞాన వేదిక ఇనుగుర్తి మండల శాఖ అద్యక్షుడు దార్ల భాస్కర్ అన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇనుగుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఇనుగుర్తి, కోమటిపల్లి, చిన్న ముప్పారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మరియు స్థానిక బాలికల ఎస్సీ గురుకుల పాఠశాలలో చెకుముకి సైన్స్ పాఠశాల స్తాయి టాలెంట్ టెస్ట్ - 2025 ను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థి మూఢనమ్మకాలను నమ్మకుండా సైన్స్ పట్ల అవగాహన కలిగి ప్రజలలో చైతన్యం కల్గించేలా సంసిద్ధం కావాలన్నారు. సైన్స్ పరిజ్ఞానాన్ని వెలికి తీసేందుకే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ప్రతీ సంవత్సరం చెకుముకి టాలెంట్ టెస్ట్ లను కండక్ట్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రతీ పాఠశాల నుండి 8వ, 9వ, 10వ తరగతుల నుండి ఒక్కొక్కరి చొప్పున ఎంపిక చేసి ఈ నెల 21వ తేదీన మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో.. జన విజ్ఞాన వేదిక ఇనుగుర్తి మండల శాఖ ఉపాధ్యక్షులు ఆది చందు, గౌరవ సలహాదారులు గంజి వీరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పొన్నం కవిత, ఆయా పాఠశాలల హెచ్ ఎంలు ఆర్. ఆశ, అమ్మ యాకయ్య, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, సామల స్వప్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన పంటలను కొనుగోలు చేయమనడం నేరమా?

**సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయమంటే అరెస్టులా?న్యూడెమోక్రసీ.**



తొలి సమయం, ఇల్లందునవంబర్, 07. తడిసిన పంటలను కొనుగోలు చేయమనడం నేరమా? పత్తి,వరి మొక్కజొన్న పంటలను ఎటువంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని అడిగితే దేశద్రోహమా? ముకుందాపురం, కొమరారం,బోడు లలో సీసీఐ కేంద్రాలని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తే అరెస్టులు చేస్తారా. అని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈరోజు ఇల్లందు మండలం బొంబాయి తండాలో తుఫాను వలన పంటలు నష్ట పోయిన రైతంగాన్ని తడిచిన ధాన్యం, మొక్కజొన్న, పత్తి పంటలను పండించి నష్టపోయిన రైతులను పరామర్శించడానికి వెళ్లిన సందర్భంగా పోలీసులు న్యూడెమోక్రసీ నాయకులను రైతులను అక్రమంగా అరెస్టు చేయడానికి ప్రయత్నించారు.

ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఇల్లందు శాసనసభ్యులు మండలంలోని రైతుల వైపు ఇప్పటివరకు కన్నెత్తి కూడా చూడలేదని, ఇది రైతులపై వారి వైఖరిని తెలియజేస్తుందని అన్నారు. కొందరు రైతు వ్యతిరేకులు పెత్తందారులు స్వార్థపరులు అధికార పార్టీకి కొమ్ముగాసి న్యూడెమోక్రసీని దెబ్బతీయడానికి పూనుకున్నారని వీరందరూ మధ్య దళారీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా రైతులు పడుతున్న ఇబ్బందులను స్థానిక శాసనసభ్యులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గుర్తించి పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే కొమరారం, ముకుందాపురం, బోడు లలో సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసి ఎటువంటి షరతులు లేకుండా అన్ని రకాల పంటలను మద్దతు ధరకే కొనుగోలు చేయాలని, పంట నష్టపోయిన రైతులను సర్వేలు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేయవలసిన వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్ నాయకులు పొడుగు నర్సింహారావు, ధరావతు లక్ష్మ,మంగ్య,మంగీలాల్, రమేష్ రైతులు పాల్గొన్నారు.

## కళ్ళుండి చూడలేని గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరవాలి- విద్యార్థి సంఘాలు



తొలి సమయం, వనపర్తినవంబర్, 07కళ్ళుండి చూడలేని గుడ్డి ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థుల గోస చూడాలని ఏఐఎస్ఎఫ్, బీసీ విద్యార్థి సంఘం, పి డి ఎస్ యు, టి ఆర్ ఎస్ వి,ఎం ఎస్ ఎఫ్, బి ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరవాలని అక్కడ కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపి అనంతరం అంబేద్కర్ కు వినతి పత్రం అందించారు. పలు విద్యార్థి సంఘాల నాయకులు రమేష్, అరవింద్, గణేష్, హేమంత్ , పరశు రాములు, లక్ష్మణ్, నరేష్ లు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు గత ఐదు ఆరు సంవత్సరాలుగా రాక ప్రైవేటు కళాశాలలు మూత వేయడంతో విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఈ యొక్క రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని మరిచి విద్యార్థులకు చెల్లించవలసిన ఆర్టిఎఫ్ ఎం టి ఎఫ్ విడుదల చేయకుండా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకు దూరమయ్యే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వారు దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉండే 8300 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించి విద్యా వ్యవస్థను గాడిలో పెట్టకపోతే విద్యార్థులందరూ రానున్న కాలంలో రోడ్లమీదకు వచ్చి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తారని హెచ్చరించారు. ఈ కళ్ళుండి చూడలేని కబోది ప్రభుత్వం ఓట్ల కోసం సీట్ల కోసం పాకులాడుతుందే కానీ దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే విద్యారంగాన్ని విస్మరిస్తున్నారని దీనికి కారణమైన ప్రజాప్రతినిధులను రోడ్లమీద తిరగనియ్యరని తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని లేని పక్షాన పోరాటాలు ఉధృతమైతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు నరేష్, వంశీ, గోపాలకృష్ణ, సూర్యవంశం గిరి, అరవింద్, బన్నీ,దినేష్, ప్రదీప్ కుమార్, రాజు వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ గీతానికి 150 ఏళ్లు పూర్తి




తొలి సమయం పెబ్బేరు నవంబర్ 7 నేడే దేశవ్యాప్తంగా జాతీయ గీతాలాపన. పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు కూడా ఉదయం 10 గంటలకు విద్యార్థులతో కలిసి కళాశాల సిబ్బంది గీతాలాపన చేయడం జరిగింది.భారతదేశం యొక్క గొప్ప కీర్తిని చాటిచెప్పిన అమోఘ్యమైన గేయం వందేమాతరం జాతీయ గీతానికి ఈనెల 7 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రభుత్వ కళాశాలలో, సిబ్బందితోపాటు దేశ పౌరులు జాతీయ గీతం వందేమాతరం అలపిస్తూ జాతికి జాతీయ గీతాన్ని మరొకసారి చాటి చెప్పాలని భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వందేమాతరం గీతాన్ని రచించిన బంకిం చంద్ర భట్టార్జి. ఈ అమోఘ్యమైన గీతాన్ని ఆయన రచించి జాతికి 1875 సంవత్సరంలో లో అంకితం చేశారు. 1896లో రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ గీతాన్ని పాడి 1950 జనవరి 24న రాజ్యాంగ సభలో అధికారికంగా జాతీయగీతం ఆమోదించబడింది. ఎంతోపవిత్రమైన జాతీయ గీతం నేటికీ 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వందేమాతరం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కళాశాల ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి, అధ్యాపకులు , కృష్ణయ్య జ్ఞానేశ్వర్ రెడ్డి రవీందర్ జాకీర్ హుస్సేన్ ఈశ్వర్ వెంకటలక్ష్మి శిల్ప విమలాదేవి, కరుణాకర్, మద్దిలేటి వేణు వెంకటేష్, విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ముంబయిలో విమాన కార్యకలాపాలకు అంతరాయం- కారణం ఏమిటంటే?

ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులకు ఎయిర్పోర్ట్ అడ్వైజరీ జారీ చేసింది. సమస్య పరిష్కారానికి నిపుణులు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొంది. ఇంతకు ముందు దిల్లీ విమానాశ్రయంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.“దిల్లీలోని ఆటోమేటిక్ స్విచ్చింగ్ సిస్టమ్ (ఏఎంఎస్ఎస్)లో ఏర్పడిన సాంకేతిక సమస్య వల్ల ముంబయి విమానాశ్రయంలోని విమాన కార్యకలాపాలు ప్రభావితం అయ్యాయి. అధికారులు వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించడానికి పనిచేస్తున్నారు. అయితే దీని వల్ల విమాన సర్వీసుల ఆలస్యం కావచ్చు. అందుకే ప్రయాణికులు తమ ఫ్లైట్ షెడ్యూల్ గురించి తరచు చెక్ చేసుకోవాలని సూచిస్తున్నాం. అసౌకర్యానికి చింతిస్తున్నాం” అని ముంబయి ఎయిర్పోర్టు ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టింది.మరోవైపు జైపుర్ విమానాశ్రయంలోనూ ఇదే పరిస్థితి. దిల్లీ విమానాశ్రయంలోనే ఏర్పడిన సమస్య వల్ల జైపుర్ ఎయిర్పోర్టులో దాదాపు 15 విమాన సర్వీసులు ఆలస్యం అయ్యాయి. దీనినే విమానాశ్రయ అధికారులు ప్రయాణికులు రివైజ్డ్ షెడ్యూల్స్ను, ఫ్లైట్ స్టేటస్ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని సూచించారు.మరోవైపు చూస్తే, దిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సాంకేతిక సమస్యలతో వందలాది విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఓ వైపు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) వ్యవస్థలో తలెత్తిన సమస్యలే ఇందుకు కారణంగా భావిస్తుండగా, మరోవైపు సైబర్ దాడి జరిగి ఉండవచ్చనే అనుమానాలు రేకెత్తుతున్నాయి.ఏటీసీ ఆటోమేషన్ వ్యవస్థలోకి మాల్వేర్ చొరబాటు వల్లే ఈ సమస్య తలెత్తి ఉండవచ్చనే అనుమానాలు వస్తున్నాయి. ఎందుకంటే ఏటీసీ సిస్టమ్లో కొన్ని కీలక అప్డేట్స్ లేవని, బ్యాకప్ వ్యవస్థ కూడా కనిపించలేదని తెలుస్తోంది. అయితే ప్రస్తుతానికి ఇవన్నీ ప్రాథమిక అంచనాలే అని, అసలు కారణం ఏమిటో తెలుసుకోవడానికి నిపుణులు ప్రయత్నిస్తున్నారని సంబంధిత అధికారులు తెలిపారు. అయితే సైబర్ దాడి జరిగినట్లు వస్తున్న వాదనను ప్రభుత్వ వర్గాలు తోసిపుచ్చినట్లు సమాచారం.దేశంలోనే అత్యంత రద్దీ గల విమానాశ్రయం దిల్లీ ఎయిర్పోర్టు. క్కడ నుంచి రోజు దాదాపు 1500లకు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే కొద్ది రోజులుగా ఈ ఎయిర్పోర్టులోని విమాన నావిగేషన్ వ్యవస్థ సరిగ్గా పనిచేయడం లేదు. బహుశా జీపీఎస్ స్పూఫింగే ఇందుకు కారణం అయ్యుండవచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అందుకే ఎయిర్ ట్రాఫిక్ ఏర్పడకుండా విమానాలను దారి మళ్లిస్తున్నారు. కాగా, శుక్రవారం ఒక్కరోజే 300లకుపైగా దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులపై ప్రభావం పడింది. దీనితో ఎయిర్ ఇండియా, ఇండిగో, స్పైస్ జెట్, ఆకాశ ఎయిర్ ప్రయాణికుల కోసం ఎడ్వైజరీ జారీ చేశాయి.విమాన నావిగేషన్ వ్యవస్థను ప్రభావితం చేసి నకిలీ జీపీఎస్ ద్వారా ఫ్లైట్స్ దాని మళ్లించే ప్రక్రియను జీపీఎస్ సిగ్నల్ స్పూఫింగ్ అంటారు. సింపుల్గా చెప్పాలంటే నిజమైన శాటిలైట్ సిగ్నల్స్ను అడ్డుకుని, వాటి స్థానంలో నకిలీ సంకేతాలను పంపి జీపీఎస్ రిసవర్ను తప్పుదోవ పట్టించడం. దీని వ్లల విమానం ప్రస్తుతం ఉన్న ప్రదేశం, సమయం వివరాలు సరిగ్గా యాక్సెస్ చేయడానికి వీలుపడదు. దీని వల్ల విమానయానానికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయి.

# బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో మాత్రమేసాధ్యం.

### జూబ్లీహిల్స్ ప్రచారంలో కోరం కనకయ్య, మల్లి బాబు యాదవ్.

తొలి సమయం, ఇల్లందునవంబర్, 07. రాజకీయాలు వర్గాల కతీతంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యపడుతుందని, కాంగ్రెస్ పార్టీలోనే నిజ మైన రాజకీయ ప్రజాస్వామ్యం ఉందని, కావున బీసీ బిడ్డ నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్లకు పిలుపునిచ్చారు.

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాజకీయంగా వేడెక్కిస్తుంది. అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీకి, బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు అగ్నిపరీక్ష గా మారింది. కేవలం మూడు రోజుల్లో మాత్రమే ప్రచారం ముగియనుండగా అధికార ప్రతిపక్షాల మధ్య ప్రచార హోరు విమర్శల హోరు కొనసాగుతూ ఉంది. అన్ని పార్టీల ముఖ్య నేతలు జూబ్లీహిల్స్ ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఈ నేపథ్యంలో ఇల్లందు నియోజకవర్గము నుండి ఎమ్మెల్యే కోరం కనకయ్య, కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు షేక్ ఫతే మహమ్మద్ లు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఎందుకు ఓటెయ్యాలి అనే విషయాన్ని ప్రచారం చేయడం జరిగింది. శు



క్రవారం నాడు హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో రెహమత్ నగర్, బోరబండ కృష్ణానగర్, ఎర్రగడ్డ ఏరియా లో జరిగిన ప్రచారం సందర్భంగా మాట్లాడుతూ నవీన్ యాదవ్ గెలుపు సునాయాసమని, గెలుపును ఆపే శక్తి ఎవరికీ లేదని, కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, నవీన్ యాదవ్, వారి తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ నవ యువ ఫౌండేషన్ ద్వారా చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటకూరి శివయ్య ధనియాకుల హనుమంతరావు, డేగల రాజు, వేల్పుల కుమార్, మూల మధుకర్ రెడ్డి, వీరబాబు, గుజ్జర్లపూడి రాంబాబు, చింటూ, శివ, రేళ్ల పద్మ,, నల్లమోతు లక్ష్మయ్య,ముసలయ్య రంగారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఖుఉమెన్స్ చిల్డ్రన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నష్టాల గురించి.

తొలి సమయం పెబ్బేరు నవంబర్ 7 పెబ్బేరు మండలంలోనిఉమెన్ చిల్డ్రన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఈరోజు ప్రభుత్వ పెబ్బేరుమండలంలోనిజూనియర్ కళాశాల పెబ్బేరు నందు విద్యార్థిని విద్యార్థులకు, ఉమెన్ ట్రాఫికింగ్, బాల్య వివాహాల చట్టాల గురించి మోబిన్ బేగం తెలియజేశారు. పరిపూర్ణమైన వయసు రాకముందే, విద్యార్థులు ఒకరికొకరు ఆకర్షితులై ప్రేమ లంటూ జీవితాలను పాడు చేసుకుంటున్నారని, చక్కగా చదువుకునే వయసులో మీ జీవితాలను లవ్ అంటూ అమ్మాయిల వెంట తిరుగుతూ అమ్మాయిలు అబ్బాయిల వెంట తిరుగుతూ 18 సంవత్సరాలు దాటకముందే లవ్ లో పడుతున్నారని, మీ జీవితాన్ని మీరే చేతులారా పాడుచేసుకుంటున్న తెలియజేశారు, విద్యార్థులు చదివిన సమయంలో విద్యను అర్జించాలని, చెడు అలవాట్లకు చెడు తిరుగులు తిరిగి జీవితం నాశనం చేసుకొని తల్లిదండ్రులకు ఘోష పెట్టరాదని తెలిపారు. ఎవరైనా బాలయ్య వివాహాలు చేసుకుంటే మాకు సమాచారం ఇవ్వాలని మోబిన్ బేగం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి, స్టూడెంట్ కౌన్సిలర్ సి కృష్ణయ్య, జ్ఞానేశ్వర్ రెడ్డి, రవీందర్, ఈశ్వర్, వెంకటలక్ష్మి, శిల్ప, విమలాదేవి, కరుణాకర్, బోధ నేతర సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు






## జిల్లా స్థాయి యువజన కళాకారుల ఎంపిక %- 2026

తొలిసమయం మహబూబాబాద్, నవంబర్.07జాతీయ యువజనోత్సవాల సందర్భంగా మహబూబాబాద్ జిల్లా స్థాయి యువకళాకారుల ఎంపిక తేది: 12-11-2025 న ప్రభుత్వ ఉన్నత పాటశాల, రూరల్ పోలీస్ స్టేషన్ దగ్గర, మహబూబాబాద్ నందు ఉదయం 09:00 గంటల నుండి నిర్వహించబడునని. ఈ పోటీలో పాల్గొనదలచిన అభ్యర్థుల వయసు 15 నుండి 29 సంవత్సరాల లోపు ఉండవలెనని. జిల్లా స్థాయిలో ప్రధమ స్థానం సాధించిన వారిని రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలకు పంపడం జరుగుతుందని రాష్ట్ర స్థాయి లో ప్రధమ స్థానం సాధించిన వారు 10 జనవరి నుండి 12 జనవరి 2026 వరకు న్యూఢిల్లీ లో జాతీయ స్థాయిలో జరిగే యువజనోత్సవాలకు పంపడం జరుగుతుందని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఓలేటి జ్యోతి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

యువజనోత్సవాలలో నిర్వహించే అంశాల యొక్క నియమ నిబంధనలు

జానపద నృత్యం గ్రూప్
బృందంలో సభ్యుల సంఖ్య 10 కి మించరాదు.
ప్రదర్శనకు గరిష్ట కాలపరిమితి 15 నిమిషాలు.
భారత సంప్రదాయానికి అనుగుణంగా వుండాలి.
సినిమా పాటలు అనుమతించబడవు.
వాయిద్య పరికరాలు అభ్యర్థులే తెచ్చుకోవాలి.
లైవ్ ప్రదర్శన చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

జానపద పాటల గ్రూప్
బృందంలో సభ్యుల సంఖ్య 10 కి మించరాదు.
ప్రదర్శనకు గరిష్ట కాలపరిమితి 07 నిమిషాలు.
భారత సంప్రదాయానికి అనుగుణంగా వుండాలి.
సినిమా పాటలు అనుమతించబడవు.



వాయిద్య పరికరాలు అభ్యర్థులే తెచ్చుకోవాలి.
లైవ్ ప్రదర్శన చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

3 . కథా రచన (హిందీ / ఇంగ్లీష్ / తెలుగు )
ఒక్కొక్కరు ఒక రచనను మాత్రమే సమర్పించాలి.
వ్యాస రచన 1000 పదాల సముదాయంతో 60 నిమిషాలలో పూర్తి చేయాలి.
ఏ కులాన్నిగాని, ఏ మతాన్ని గాని, జాతిని గాని, వర్గాన్ని గాని కించపరిచే విధంగా ఉండకూడదు.
రచనలో అభ్యంతరకరంగా గాని, అస్పష్టం గాని లేదా అనుచిత వాక్యాలు ఉండకూడదు.

4. పెయింటింగ్ ( Theme% : »»%Nasha Mukth Yuva%µµ %or% »»%Youth for Healthy Life Style.)
ఒకొక్కరు ఒక పెయింటింగ్ మాత్రమే సమర్పించాలి.
ఎంట్రీ ఒరిజినల్ అయి ఉండాలి.
పెయింటింగ్ A3 సైజు (11.7 16.5) మరియు 90 నిమిషాలలో పూర్తి చేయాలి.
పెయింటింగ్ ఏదైనా నిర్దిష్ట సంస్థకు లేదా ఏదైనా బ్రాండ్ పేరు ప్రాతినిధ్యం వహించకూడదు.
పెయింటింగ్ కు సంబందించిన శీర్షిక 20 - 30 పదాలు మించకూడదు.

5. ఉపన్యాసం వక్తృత్వం (హిందీ / ఇంగ్లీష్ )
%Topic%: %Emergency period and violation of Constitution in Indiaand %Safeguarding Democracy and democratic values
ఎంపిక చేయబడిన అంశం పై హిందీ / ఇంగ్లిష్ లో 7 నిమిషాలు మించకుండా అనర్గళంగా మాట్లాడాలి.

6. కవిత్వం ( హిందీ / ఇంగ్లీష్ / తెలుగు )
ఒక్కొక్కరు ఒక రచనను మాత్రమే సమర్పించాలి.
వ్యాస రచన 500 పదాల సముదాయంతో 60 నిమిషాలలో పూర్తి చేయాలి.
ఏ కులాన్ని, ఏ మతాన్ని గాని, జాతినిగాని, వర్గాన్నిగాని కించపరిచేవిధంగా ఉండకూడదు. రచనలో అభ్యంతరకరంగా గాని, అస్పష్టం గాని లేదా అనుచిత వాక్యాలు ఉండకూడదు.

జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో పాల్గొనేవారు వారి వివరములను జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయము S16, IDOC, మహబూబాబాద్ లో స్వయంగా గాని లేదా email ID _dysomhbd@gmail.com కు లేదా వాట్సప్ నెంబర్ లో 9440630681 గాని పేర్లు నమోదు చేసుకోవలసినదిగా కోరారు.

## మైనింగ్, క్వారీ లీజులకు పర్యావరణ అధ్యయన సంస్థ అనుమతి తప్పని సరి...

తొలి సమయం, మహబూబాబాద్ నవంబర్7: మహబూబాబాద్ జిల్లాలో మైనింగ్ క్వారీ లీజులు,రెన్యువల్, నూతన క్వారీల మంజూరు కి రాష్ట్రస్థాయి పర్యావరణ ప్రభావ అధ్యయన సంస్థ అనుమతి తప్పనిసరి తీసుకోవాలని జిల్లా మైనింగ్ అధికారి ఏ.వెంకటరమణ, తెలిపారు,

ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు, నిబంధనలు జిల్లా కలెక్టర్ సూచనల ప్రకారం డ్రాఫ్ట్ జిల్లా సర్వే నివేదికను పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం రూపొందించామన్నారు,

ఈ నివేదికను ప్రజాభిప్రాయం కొరకు జిల్లా వెబ్సైట్ లో పొందుపరచడం జరిగిందని తెలిపారు,

ఈ సర్వే నివేదికపై ప్రజల అభిప్రాయాలను (21) రోజుల్లోగా కలెక్టరేట్లోని జిల్లా మైనింగ్ కార్యాలయానికి పంపాలని సూచించారు,

# ఇక నుంచి జుట్టు తడిగా ఉన్నప్పుడే ఈ తప్పులు చేయకండి...

## లేకపోతే త్వరలో బట్టతల వచ్చేస్తుంది...



జుట్టు సంరక్షణ చేయడం అంత తేలికైన పని కాదు. ముఖ్యంగా నేటి బిజీ జీవనశైలి, చెడు వాతావరణం మరియు కాలుష్యం జుట్టు ఆరోగ్యం మరియు పెరుగుదలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. దీని వల్ల చాలా మంది జుట్టు రాలే సమస్యతో బాధపడుతున్నారు. జుట్టు రాలిపోయే సమస్యకు చాలా కారణాలున్నాయి. అంతే కాకుండా మనం చేసే కొన్ని పొరపాట్లు కూడా జుట్టుపై ప్రభావం చూపుతాయి. చాలా మంది జుట్టు తడిగా ఉన్నప్పుడు దువ్వెనను ఉపయోగిస్తారు. తడి జుట్టు అత్యంత బలహీనంగా ఉంటుందని మనందరికీ తెలుసు. తడి జుట్టుతో మనం తెలియకుండా చేసే తప్పులు జుట్టును దారుణంగా డ్యామేజ్ చేస్తాయి. ఆ తప్పులు ఏమిటో ఈ కథనంలో మీకు అందించాము. అది చదివి తెలుసుకొని మళ్ళీ ఆ తప్పులు చేయకండి.

తడి జుట్టు దువ్వడం చాలా మంది జుట్టు తడిగా ఉన్నప్పుడే దువ్వుకుంటారు. ఇలా తడి జుట్టు మీద దువ్వెన వాడితే వెంట్రుకలు ఎక్కువగా పాడవుతాయి. కాబట్టి మీరు మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే మరియు జుట్టు రాలడాన్ని నివారించాలనుకుంటే, దువ్వే ముందు జుట్టు పూర్తిగా ఆరిపోయే వరకు వేచి ఉండండి. బన్ ఆర్ పోనీటైల్ చాలా మంది మహిళలు తలస్నానం చేసిన తర్వాత జుట్టును గట్టిగా కట్టుకుంటారు. ముఖ్యంగా పనికి వెళ్లే మహిళలు ఇలాంటి తప్పులు ఎక్కువ చేస్తుంటారు. తడి జుట్టును అల్లినప్పుడు, జుట్టు మరింత దెబ్బతింటుంది. కాబట్టి మళ్లీ ఈ తప్పు చేయవద్దు. లేదంటే జుట్టు గుబ్బలుగా రాలిపోతుంది.

జుట్టు రుద్దడం తలస్నానం చేసిన తర్వాత మేము తరచుగా టవల్ తో జుట్టును ఆరబెట్టుకుంటాము. అయితే ఇకపై మీ జుట్టును అలా ఊడదీయకండి. ఎందుకంటే దీని వల్ల ఎక్కువ పగుళ్లు మరియు చిక్కులు ఏర్పడతాయి. మీరు మీ జుట్టును ఆరబెట్టాలనుకుంటే, మెత్తటి గుడ్డతో ఆరబెట్టండి. హెయిర్ డ్రైయర్ ఉపయోగించడం ఈ రోజుల్లో, చాలా మంది తమ జుట్టును ఆరబెట్టడానికి వారి ఇళ్లలో హెయిర్ డ్రయ్యర్‌ను కలిగి ఉన్నారు.

జుట్టు ఆరబెట్టేది తడి జుట్టును ఆరబెట్టడానికి. కానీ ఈ హెయిర్ డ్రైయర్ నుండి వెలువడే వేడి గాలి బలహీనమైన స్థితిలో ఉన్న తడి జుట్టును దెబ్బతీస్తుంది. కాబట్టి వీలైనంత వరకు జుట్టును సహజంగా ఆరబెట్టండి. తడి జుట్టుతో నిద్రపోకూడదు చాలా మంది రాత్రిపూట స్నానం చేస్తారు.

అలా తలస్నానం చేసే వారు పూర్తిగా ఆరకుండా తడి జుట్టుతో నిద్రపోతారు. మీరు ఇలా తడి జుట్టుతో నిద్రపోతే, దిండు ఎక్కువగా రుద్దుతుంది, తద్వారా అధిక జుట్టు డ్యామేజ్ అవుతుంది.

తడి జుట్టు మీద హెయిర్‌స్ప్రేని నివారించండి తడి జుట్టు మీద ఎప్పుడూ ఉపయోగించకూడని ఉత్పత్తులలో ఇది ఒకటి. మీరు తడి జుట్టుపై హెయిర్‌స్ప్రేని ఉపయోగించినప్పుడు, ఫలితం కరకరలాడే, పొరలుగా ఉండే జుట్టు మరియు మీరు కోరుకునేది కాదు. కాబట్టి, ఆశించిన ఫలితాన్ని పొందడానికి

హెయిర్‌స్ప్రేని వర్తించే ముందు మీ జుట్టు పూర్తిగా పొడిగా ఉందని నిర్ధారించుకోండి. తడి జుట్టు మీద ఎప్పుడూ స్ట్రెయిట్‌నర్‌ని ఉపయోగించవద్దు మీ జుట్టు ఇంకా తడిగా లేదా సెమీ ఎండిపోయినప్పుడు మీరు స్ట్రెయిట్‌నెర్‌లు మరియు కర్లర్‌లను ఎప్పుడూ ఉపయోగించకూడదు. మీరు హడావిడిగా ఉండవచ్చు కానీ పూర్తిగా ఆరిపోకముందే మీ జుట్టును స్టైలింగ్ చేయడం ద్వారా, మీరు నిజంగా మీ జుట్టును డ్యామేజ్ అయిన, డల్ లుక్ తో కనబడుతుంది.

# గోరింటాకు ఎందుకంటే..

## ఆషాఢ మాసంలో మహిళలు గోరింటాకు ధరించాలని చెబుతారు ఎందుకు?



ఆషాఢ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ఒక ఆచారంగా మన సమాజంలో స్థిరపడింది. అలంకరణలో భాగమని భావించినా, దీని వెనుక ఎన్నో ప్రత్యేకతలు దాగి ఉన్నాయి. గోరింటాకు మహిళల చేతులకూ, పాదాలకూ అందాన్ని రెట్టింపు చేస్తుంది. ఇదేదో అలంకరణ కోసం తెచ్చిన ఆడంబరం కాదు. గోరింటాకు పెట్టుకోవడం వెనుక ఎన్నో ప్రయోజనాలు దాగి ఉన్నాయి. ఆషాఢ మాసంలో వాతావరణ ప్రభావం వల్ల అనేక సూక్ష్మ క్రిములు వ్యాపిస్తూ ఉంటాయి. వానల రాకతో గాలిలో, నీటిలో వీటి శాతం ఎక్కువగా ఉంటుంది. తేమలో ఉండే సూక్ష్మ క్రిముల ప్రభావం చేతులు ద్వారా, పాదాల ద్వారా చర్మ రంధ్రాలగుండా శరీరంలో ప్రవేశించకుండా గోరింటాకు కవచంగా పనిచేస్తుంది. అంతేకాదు, గోరింటాకు ఒత్తిడిని, వేడిని తగ్గిస్తుంది. స్త్రీ అరచేతి మధ్యలో గర్భాశయా నికి రక్తం చేరవేసే ప్రధాన నాడులు ఉంటాయి. గోరింటాకు ఆ నాడుల్లో ఏర్పడే అతి ఉష్ణాన్ని లాగేస్తుందని, తద్వారా గర్భాశయ దోషాలు తొలగిపోతాయని చెబుతున్నది ఆయుర్వేదం.

# పెట్టుబడుల్లో పెరిగిన మహిళల భాగస్వామ్యం..

## వారు ఎక్కువగా ఇన్వెస్ట్ చేసేది దేనిమీదంటే..?



గతంలో సమాజం ద్వారా అణచివేతకు గురైన మహిళలు.. ప్రస్తుతం పురుషులకు ధీటుగా ఎదుగుతున్నారు. అన్ని రంగాల్లోనూ మగవారిని వెనక్కి నెట్టి ఔరా అనిపిస్తున్నారు. పెట్టుబడుల్లోనూ హవా చాటుతున్నారు. మహిళల ఇన్వెస్ట్‌మెంట్ అనగానే బంగారంపై అని అనుకుంటే పొరపాటే అవుతుంది. తాజా సర్వే నివేదికలు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. స్వర్ణం కనీసం టాప్ రెండు స్థానాల్లోనూ లేకపోవడం ఆశ్చర్యపడాల్సిన విషయమే.

పడిపోయిన బంగారం స్థానం: రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ అనరాక్ ఒక సర్వే నిర్వహించింది. మొత్తం 5 వేల 5 వందల మంది ఇందులో పాల్గొనగా.. వారిలో 50 శాతం మహిళలే. పెట్టుబడుల విషయమై వారిని ప్రశ్నించగా.. 65 శాతం మంది రియల్ ఎస్టేట్‌లో, 20 శాతం స్టాక్స్ లో ఇన్వెస్ట్ చేయడానికి ఆసక్తి చూపిస్తున్నట్లు వెల్లడైంది. బంగారంపై ఆసక్తి చూపే వారు కేవలం 8 శాతం మాత్రమే ఉన్నట్లు తెలిసింది. మిగిలిన 7 శాతం మంది ఫిక్స్ డిపాజిట్ల వైపు మొగ్గుచూపిస్తున్నట్లు సర్వే పేర్కొంది.

దాదాపు అరకోటిపైనే ఆసక్తి: రూ.45 లక్షలకు పైగా ఉన్న ఇళ్లపై 83 శాతం మంది మహిళలు ఆసక్తి చూపిస్తున్నట్లు మరో పరిశోధనలో తేలిందని అనరాక్ వెల్లడించింది. రూ.45-90 లక్షల శ్రేణిని 36 శాతం మంది మహిళలు 'స్వీట్ స్పాట్'గా చూస్తున్నారని, 27 శాతం రూ.90 లక్షల నుంచి రూ.1.5 కోట్ల వరకు ఉన్న ప్రీమియం గృహాలను ఇష్టపడతున్నారంది. అయితే దాదాపు 20 శాతం మంది రూ.1.5 కోట్ల కంటే ఎక్కువ ధర కలిగిన లగ్జరీ గృహాల వైపు మొగ్గుచూపుతున్నారని తెలిపింది. రూ.45 లక్షల లోపున్న సరసమైన గృహాలకు మాత్రం తక్కువ ప్రాధాన్యత ఉన్నట్లు స్పష్టం చేసింది.



స్పష్టమైన అవగాహనతో.. దశాబ్ద కాలంగా రియల్ ఎస్టేట్ సెగ్మెంట్ లో మహిళలు ఎదిగారని అనరాక్ గ్రూప్ వైస్ ఛైర్మన్ సంతోష్ కుమార్ తెలిపారు. పట్టణ ముఖ్య కేంద్రాల్లో నివాసాల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నట్లు వెల్లడించారు.

భారీ గృహాలు, నిర్దిష్ట బడ్జెట్ విషయంలో కొత్త ధోరణులను అనుసరిస్తున్నట్లు తేలిందన్నారు. వారికేమి కావాలో స్పష్టమైన అవగాహన కలిగి ఉన్నట్లు చెప్పారు.

గతంలో నిర్వహించిన సర్వే ప్రకారం.. నివాస, పెట్టుబడి అవసరాల కోసం ఇళ్ల కొనుగోళ్ల మధ్య నిష్పత్తి 82:18గా ఉంది. అయితే ఇప్పుడు 77:23 నిష్పత్తితో భారీ వ్యత్యాసం గుర్తించినట్లు నివేదిక వెల్లడించింది. మహిళల యాజమాన్యంతో పలు ప్రయోజనాలు: తమ పేర్లపై ఆస్తుల కొనుగోలు, రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా భారతీయ మహిళలు అనేక ప్రయోజనాలు పొందవచ్చని అనరాక్ పేర్కొంది. వివిధ ప్రభుత్వ పథకాలు సైతం మహిళల ఇంటి యాజమాన్యాన్ని ప్రోత్సహిస్తున్నాయన్నారు. 2015లో కేంద్రం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద గృహాలను పొందాలంటే.. అవి తప్పనిసరిగా మహిళల పేరుతో లేదా వారు సహ యజమానిగా ఉండాల్సిందేనని గుర్తుచేశారు. పలు రాష్ట్రాల్లో తక్కువ స్టాంప్ డ్యూటీ, గృహ రుణాలపై వడ్డీ తగ్గింపు ప్రయోజనం సైతం పొందవచ్చన్నారు. పన్ను మినహాయింపుల్లోనూ పలు అవకాశాలున్నట్లు చెప్పారు.

# నీలం ఊదా.. పెదాలు ఫిదా



మధువులొలికే అతివ అధరాలకు లేత గులాబీ రంగునో, నిండు కెంపు వర్ణాన్నో అద్ది.. అందమంటే ఇదే అంటే సరికాదు. అంతకు మించిన ఆకర్షణనుతీసుకొచ్చే వన్నెలూ అనేకం. నిండైన నీలాలు, ఊరించే ఊదాలు సెలెబ్రిటీలు మెచ్చిన అధరాలంకరణ వర్ణాలు. ఐశ్వర్యారాయ్, శృతిహాసన్, హీనా ఖాన్, సారా అలీఖాన్‌లాంటి అందగత్తెలంతా ఇలాంటి వన్నెలే అద్దుకుని విభిన్నంగా కనిపిస్తున్నారు. ఇటీవలి కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో వింతైన నీలి రంగు లిప్‌స్టిక్ ధరించి వేడుకలకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది నటి ఊర్వశి రౌతేలా. అలా బ్లూ, పర్పుల్ లిప్‌స్టిక్ ట్రెండ్‌ను బాలీవుడ్ నుంచి హాలీవుడ్ దాకా తీసుకెళ్లారు మనవాళ్లు. ఇంద్రనీలాలను కళ్లలోనే కాదు పెదవుల్లోనూ చమక్కుమనేలా చేస్తున్న ఈ రంగులు.. నేటితరం అమ్మాయిలకు బాగా నప్పుతాయనీ, దుస్తులకు సరిపోయేలా ఎంచుకుంటే సరిపోతుందనీ సలహా ఇస్తున్నారు ఫ్యాషనిస్టులు. అవును, ఇప్పుడు ఫంకీ లుక్ కావాలంటే.. నీలాల రంగును ముద్దాడాల్సిందే!

# కొరియన్ అమ్మాయిల్లా అందంగా కనిపించాలా.. ఈ టిప్స్ పాటిస్తే సరి!

అందంలో కొరియా అమ్మాయిలదే అగ్రతాంబూలం! ఎలాంటి మచ్చలు లేకుండా, గాజులా మెరిసే చర్మం.. వారి సొంతం! అందమే అసూయ పడేంత బ్యూటీగా ఉంటారు. ఎంతలా అంటే.. ప్రపంచ ప్రఖ్యాత బ్యూటీ ప్రొడక్ట్స్ సంస్థల్ని కూడా తమ చుట్టూ తిప్పుకొంటారు కొరియన్ కాంతలు. మరి, అలాంటి అందం, గ్లాసీలుక్ మీ సొంతం కావాలంటే.. కొరియన్లను ఫాలో కావాల్సిందే!

**ట్యాపింగ్‌తో టాప్‌ర్యాంక్..**

ఫేస్ ట్యాపింగ్.. కొరియన్ సీక్రెట్ బ్యూటీ టెక్నిక్! ఈ చిన్న చిట్కా.. అందంలో మీకు టాప్‌ర్యాంక్‌ను తెచ్చిపెడుతుంది. ముఖంపై సున్నితంగా మసాజ్ చేయడం ద్వారా.. చర్మాన్ని సంరక్షించుకుంటారు వాళ్లు. ఫేస్ ట్యాపింగ్.. ముఖంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. చర్మం ముడతలు పడటాన్ని నిరోధిస్తుంది. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఫేస్ ట్యాపింగ్ చేయడం వల్ల.. ముఖంపై ఉండే చర్మం బిగుతుగా మారుతుంది. చర్మం చాలాకాలం పాటు తాజాగా, యవ్వనంగా ఉంటుంది.

**ఆవిరితో అందం..**

కొరియన్ యువతులు ఫాలో అయ్యే మరో బ్యూటీ సీక్రెట్.. ఆవిరి పట్టడం! మూసుకుపోయిన చర్మ రంధ్రాలను తెరవడంలో, మృతకణాలను తొలగించడంలో ఆవిరి సాయపడుతుంది. చర్మం హైడ్రేట్ కావడంతోపాటు కొల్లాజెన్, ఎలాస్టిన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా చర్మం మరింత యవ్వనంగా కనిపిస్తుంది. మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియానూ తొలగిస్తుంది. ఆవిరి పట్టిన తర్వాత ముఖంపై సున్నితంగా మసాజ్ చేస్తే రక్తప్రసరణ మెరుగుపడి.. చర్మం నునుపు దేలుతుంది.

**వ్యాయామంతో వయ్యారంగా..**

ముఖ వ్యాయామాలతో చర్మానికి సరికొత్త నిగారింపు వస్తుంది. అందుకే, కొరియన్ మహిళలు ఎక్కువగా ఫేషియల్ ఎక్సర్‌సైజులు చేస్తుంటారు. ఫేషియల్ యోగా, చీక్ లిఫ్ట్ వంటి కొన్ని వ్యాయామాలు.. ముఖంపై ఉండే అదనపు కొవ్వును కరిగిస్తాయి. పెదాలపై వేలుతో సున్నాలా చుట్టడం, నవ్వుతూ తలను పైకెత్తి చూడటం, నీటిని పుక్కిలించడంతోపాటు చూయింగ్ గమ్ నమలడం కూడా ఒకరకమైన ఫేషియల్ ఎక్సర్‌సైజే! వీటివల్ల ముఖానికి రక్తప్రసరణ బాగా జరిగి.. కొత్త నిగారింపు వస్తుంది.

**రైస్ వాటర్‌తో నైస్‌గా..**

రసాయనాల బ్యూటీ ఉత్పత్తులకు కొరియన్లు దూరంగా ఉంటారు. రైస్ వాటర్‌నే క్లెన్సర్‌గా వాడుకుంటూ.. నైస్‌గా తయారవుతారు. బియ్యం నీరు.. చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ముఖంపై ముడతల్ని పోగొడుతుంది. ఇందులో అమైనో ఆమ్లాలు, యాంటి ఆక్సిడెంట్లు.. చర్మంలో తేమను కాపాడి, డ్రై స్కిన్ బారిన పడకుండా కాపాడతాయి. ముఖంపై ఉండే జిడ్డునూ సమర్థంగా తొలగిస్తాయి. ఫలితంగా.. చర్మం సరికొత్త మెరుపును సంతరించుకుంటుంది. ఫేషియల్ టోనర్లుగానూ దోసకాయ, పుచ్చకాయ, టమాటాలనే ఎక్కువగా వినియోగిస్తుంటారు.




ఇవేకాకుండా, సూర్యరశ్మి విషయంలోనూ కొరియన్లు చాలా జాగ్రత్తగా ఉంటారు. చర్మం ముడతలు పడకుండా, ఎండబారిన పడకుండా నిత్యం సన్‌స్క్రీన్ లోషన్ రాసుకుంటారు. సంప్రదాయ ఆహార పద్ధతులు పాటిస్తూ.. తమ అందాన్ని కాపాడుకుంటారు. చర్మ సంరక్షణలో సాయపడే గ్రీన్ టీ, బార్లీ టీనే ఎక్కువగా తాగుతుంటారు. పీచు, పోషక విలువలు ఎక్కువగా ఉండే పదార్థాలకే ప్రాధాన్యం ఇస్తారు. చర్మానికి హాని కలిగించే ఆహార పదార్థాలకు దూరంగా ఉంటారు. ఇలా కొరియన్ అమ్మాయిల పద్ధతులను ఫాలో కావడం వల్ల మీరుకూడా వారిలా మెరిసిపోవచ్చని సౌందర్య నిపుణులు చెబుతున్నారు.


తొలి సమయం దిన పత్రిక



# సైనసైటిస్‌కు స్వస్తి




**వాన చినుకులకు కొందరు మురిసిపోతారు. కానీ మరికొందరు భయపడతారు. వర్షంలో తడిస్తే ఆరోగ్య సమస్యలు ఎక్కడ వస్తాయోనని వారి బాధ. చలికి.. చల్లగాలికి.. వర్షానికి అలా వేధించే సమస్యే సైనసైటిస్. చూడడానికి చిన్న సమస్యగానే కనిపించినా ఇది ప్రమాదకరమైంది. దీనినెలా గుర్తించాలి? చికిత్స ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకొని సైనస్‌కు స్వస్తి పలుకుదాం.ఆధునిక జీవనశైలి సైనసైటిస్ సమస్యను తీవ్రతరం చేస్తున్నది. ప్రతి పదిమందిలో ఐదుగురు సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపించడం కూడా దీనికి కారణం అవుతున్నది. వాతావరణంలో మార్పులు వస్తే కొందరు ఎక్కడ తమకు సైనసైటిస్ సమస్య వస్తుందేమోనని భయపడుతున్నారని చెప్తున్నారు సౌత్ కొరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఉల్సాన్ నిపుణులు. జీవనశైలి మార్చుకుంటే ఈ సమస్యను ప్రారంభంలోనే అధిగమించవచ్చు అని చెప్తున్నారు.**



సైనసైటిస్ అంటే?: కపాలంలో గాలితో నిండిన కుహరాన్ని సైనస్ అంటారు. మ్యూకస్ మెంబ్రేన్ అనే మెత్తటి పొరతో సైనస్ కప్పబడి పలుచటి ద్రవపదార్థాన్ని తయారుచేస్తుంది. ఇది మనం ఊపిరి పీల్చినప్పుడు శరీరంలోకి ప్రవేశించిన గాలికి సరైన ఉష్ణోగ్రత, తేమ కల్పిస్తుంది. కపాలంలోని ఎముకల్లో గాలి ఉండడం వల్ల వాటి బరువు తగ్గించడంలో క్రియాశీలకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. మనం మాట్లాడినప్పుడు శబ్దం రావడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు ఎలాంటి పొర అడ్డులేకుండా సైనస్ నేరుగా ముక్కు రంధ్రంలోకి తెరుచుకుంటుంది. ఆ సమయంలో స్రవించిన స్రావాలు వాటి మార్గంలో అడ్డుపడటం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. దీనినే సైనసైటిస్ అంటారు.

**లక్షణాలు** : తలనొప్పి, ముక్కు దిబ్బడ, నీరు కారడం, దగ్గు, జలుబు సైనసైటిస్ లక్షణాలు. వాతావరణం మారినప్పుడల్లా వైరస్, బాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వల్ల సైనసైటిస్ వస్తుంటుంది.

ఎన్ని రకాలు? : సింపుల్‌గా చెప్పాలంటే కళ్లు, ముక్కు, పక్కభాగం ఎముకల్లో ఉండే సన్నని గాలితో నిండిన సైనస్ భాగం ఇన్ఫెక్షన్లతో వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. దీనిలో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మియిటల్, యాగ్జిలరీ, స్ఫినాయిడల్ వంటి రకాలు ఉన్నాయి. కానీ ముఖ్యంగా వీటిని మూడు రకాలుగా చెప్తారు. ఒక్కో దశలో ఒక్కో రకమైన తీవ్రతతో ఉంటుంది.

1. అక్యూట్ సైనసైటిస్
2. సబ్ అక్యూట్ సైనసైటిస్
3. క్రానిక్ సైనసైటిస్

అక్యూట్ సైనసైటిస్ వారం రోజులుంటుంది. సబ్ అక్యూట్ 4-8 వారాలుంటుంది. క్రానిక్‌ను దీర్ఘకాలిక సైనసైటిస్ అంటారు. ఇది 8-10 వారాలు బాధిస్తుంది. ఇండియాలో కన్నా అమెరికాలో సైనసైటిస్ సమస్యలు ఎక్కువ అని సర్వేలు చెప్తున్నాయి. 2.4 లక్షల మంది అమెరికన్లు సైనసైటిస్‌తో బాధపడుతున్నారట. వ్యాధిని తేలికగా తీసుకోవడమే వ్యాధి తీవ్రతకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ చేసినా కూడా సరైన జీవనశైలి లేకపోతే ఈ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం ఉంది.

ఎలాంటి సమస్యలు?: సైనసైటిస్ వల్ల సైనస్ భాగంలో తీవ్రమైన ఒత్తిడి, నొప్పి కలుగుతాయి. చీముతో కూడిన స్రావాలు ముక్కు నుంచి బయటకు వస్తాయి. ముక్కు దిబ్బడగా ఉంటుంది. ముక్కులో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొన్నిసార్లు సూక్ష్మజీవులు ఎక్కువగా ఉన్న నీళ్లలో ఈత కొట్టడం వల్ల అవి సైనస్‌లోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరిన్ ఎక్కువగా ఉంటే కూడా ఆ గాలి ముక్కు రంధ్రాల ద్వారా సైనస్‌లోకి చేరి మ్యూకస్ మెంబ్రేన్ వాచిపోతుంది. దంతాలలో వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా సైనస్ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలికంగా సైనసైటిస్ వ్యాధితో బాధపడే వారు కనురెప్పల వాపు, కనుగుడ్లు పక్కకు జరిగి ఉండటం, కన్ను నరం దెబ్బతిన్నపుడు చూపు కోల్పోవడం, వాసన తెలియక పోవడం, తరచూ జ్వరం రావడం, ఎదుగుదల లోపాలు వంటి సమస్యలు వస్తాయి.ఇతర సమస్యలూ కారణమే: వేరే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి వల్ల కూడా సైనసైటిస్ సోకుతుంది. పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం, చికెన్ పాక్స్, కోరింత దగ్గు, డయాబెటీస్ సమస్యలు ఉన్నట్లయితే సైనసైటిస్ వస్తుంది. చాలా కేసుల్లో సైనసైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. తర్వాత బాక్టీరియా చేరి సైనస్ సమస్యగా మారుతుంది. ఈ హానికర సూక్ష్మజీవుల్లో స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హీమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా, స్టెఫైలోకోకస్ ఆర్‌ఈయస్ వంటి వాటివల్ల కూడా సైనసైటిస్ సమస్య వస్తుంది. మ్యూకోసల్ మెంబ్రేన్, సైనస్ ఎముకల మీద కూడా ప్రభావం వల్ల.. దంతాలకు ఉన్న అంటు సైనస్‌లకు వ్యాపించడం వల్ల సైనసైటిస్ సమస్య వస్తుంది.వ్యాధి నిర్ధారణ: ముఖం భారంగా ఉండటం, తలనొప్పి, గొంతులోకి ద్రవం కారటం, చెవిలో చీము పట్టడం, కోపం, మానసిక స్థైర్యం కోల్పోవటం, అలసట, విసుగు, పనిపై శ్రద్ధ లేకపోవటం వంటి లక్షణాలు వరుస క్రమంలో ఉంటే సైనసైటిస్‌గా గుర్తించాలి. దీనిని సీటీ స్కానింగ్, ఎక్స్‌రే ద్వారా నిర్ధారిస్తారు.

**కారణమేంటి?**

సైనస్‌లో సరైన వెంటిలేషన్ లేకపోవడం ముఖ్య కారణం. సాధారణంగా సైనస్‌లో మ్యూకస్ ద్రవాలు సీలియరీ మూమెంట్ వల్ల ఆస్టియాను చేరి అక్కడ నుంచి ముక్కు రంధ్రాల్లోకి చేరుతాయి. ఇది జరుగకుండా సైనస్‌లో తయారయ్యే దార్థాలు నిల్వ ఉండి విధులకు ఆటంకం కలిగిస్తాయి. ముఖ్యంగా నాసికా కవచం, స్ఫుటం నిర్మాణంలో తేడాలు ఏర్పడతాయి. కొందరికి ముక్కులోని ద్రవాల చిక్కదనం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఒకసారి సైనసైటిస్ వచ్చి మ్యూకోసా దెబ్బతింటే పదే పదే వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాతావరణం తేమగా, చల్లగా ఉన్నప్పుడు వాటి ప్రభావం వల్ల సైనసైటిస్ వస్తుంది.

**చికిత్స:** అమాక్సిసిల్లిన్ లేదా ఆంపిసిల్లీన్ మందులు ఇవ్వవచ్చు. ఓరల్ డ్రిక్సోరాల్, డిమెటాప్ మందులతో కూడా తగ్గుతుంది. స్టీమ్‌ను పీల్చుకొనుట ద్వారా హీట్‌ను కలిగించుట ద్వారా ముక్కు నుంచి స్రావాలు బయటకు రప్పించి ఉపశమనం కలిగించవచ్చు. నాసల్ స్ప్రేలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. మందులకు తగ్గకపోతే మాత్రం శస్త్రచికిత్స ద్వారా సైనస్‌కు కారణమైన దుర్మాంసాన్ని తొలగించవచ్చు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

- ఎలర్జీ కలిగించే వస్తువులను దూరంగా ఉంచాలి.
- తగిన పోషకాహారం తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలి.
- శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతూ ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలి.
- శ్వాసకోశ వెలుపలి భాగాల్లో అంటు 7- 10 రోజుల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలి.
- ముక్కు నుండి వచ్చే స్రావాల రంగు మారినా లేదా చెడు వాసన వస్తున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.
- టాన్సిలైటిస్‌తో బాదపడుతున్నవారు వెంటనే ఈఎన్‌టీ నిపుణులను సంప్రదించాలి.



# వయసును మరిపించి.. దీర్ఘాయువుకు బాటలు పరిచి..!

శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, పోషకాల గనిగా పేరొందిన మష్రూమ్స్ ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. మష్రూమ్స్‌లో ఔషధ గుణాలు పుష్కలంగా లభిస్తుండటంతో ఇవి ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ఆహారంగా పేరొందాయి. వయసు మీదపడటం ద్వారా వచ్చే లక్షణాలను దీటుగా నిలువరించి వృద్ధాప్యాన్ని జాప్యం చేయడంలో మష్రూమ్స్ కీలకంగా పనిచేస్తాయని చెబుతున్నారు.ఏజింగ్‌కు అడ్డుకట్ట వేసి ఆరోగ్యానికి మేలు చేకూర్చే యాంటీఆక్సిడెంట్స్ వీటిలో లభిస్తాయి. వీటిని తరచూ తీసుకుంటే దీర్ఘాయువు చేకూరడంతో పాటు ఆరోగ్యంగా వయసు మీరే ప్రక్రియకు తోడ్పాటు అందిస్తాయి. రీషీ మష్రూమ్స్ అనే వెరైటీ పుట్టగొడుగులు ఆరోగ్యం, దీర్ఘాయువును అందిస్తుంది. అందుకే వీటిని దశాబ్ధాలుగా చైనా వైద్య ప్రక్రియల్లో వినియోగిస్తున్నారు.మష్రూమ్స్‌లో దీర్ఘాయువును ప్రేరేపించే ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని, వాపు ప్రక్రియను నివారిస్తాయని 2021లో న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన వెల్లడించింది. మష్రూమ్స్ బీపీని తగ్గించడంతో పాటు మధుమేహ నియంత్రణ, కొవ్వును తగ్గించడం, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ప్రేవుల ఆరోగ్యాన్ని కాపాడటం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలకు ఉపకరిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# చిన్న పిల్లల్లో ఇమ్యూనిటీ పెరగాలంటే ఏం చేయాలి?

పెద్దలైనా, పిల్లలైనా వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే రోగ నిరోధక శక్తి మెరుగ్గా ఉండాలి. అప్పుడే ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉంటారు. అయితే, పసిపిల్లలకు ఇమ్యూన్ సెల్స్ తల్లి పాల ద్వారా వస్తాయి. అలాగే, వయసుకు తగిన వ్యాక్సిన్లు వేయిస్తుంటే, చాలా రకాల ఇన్ఫెక్షన్ల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చు. అలాగే పోషకాహారం అందించడం ద్వారా కూడా ఇమ్యూనిటీ పెరుగుతుంది. తల్లి పాలలోని కొలోస్ట్రమ్ పిల్లల్లో ఇమ్యూనిటీని పెంచుతుంది. పుట్టినప్పటి నుంచీ కనీసం ఆరు నెలలపాటు తల్లి పాలు తాగితే వాళ్ల రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటుందని ఎన్నో అధ్యయనాలు చెప్తున్నాయి.ఖనిజ లవణాలన్నిటిలోకి జింక్ పిల్లల ఇమ్యూనిటీ సిస్టమ్‌పై ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. ఇది బీన్స్, నట్స్ వంటి ప్రొటీన్ ఫుడ్స్‌లో పుష్కలం.తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరల్లోని యాంటీ ఆక్సిడెంట్స్ కణాలను పాడవకుండా కాపాడుతాయి. వ్యాధుల బారినుంచి రక్షిస్తాయి. బెర్రీస్, బ్రొకోలీ, పాలకూర, ఆవాల ఆకులు (మస్టర్డ్ లీవ్స్) మొదలైన వాటిలో యాంటీ ఆక్సిడెంట్స్ చాలా ఉంటాయి.గట్ హెల్త్ కూడా చాలా ముఖ్యం. జీర్ణ వ్యవస్థ పనితీరు బాగుంటేనే ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. శరీరంలో మంచి బ్యాక్టీరియా పెరగాలన్నా, పేగు మార్గాలు దృఢంగా ఉండాలన్నా ప్రోబయాటిక్స్ పుష్కలంగా ఉండే ఆహారం పిల్లలకు ఇవ్వాలి. రోజూ పెరుగుతోపాటు ఒక పండు కచ్చితంగా పెట్టాలి. కొంచెం పెద్ద పిల్లలైతే పెరుగులో క్యారెట్, కీరా తరుగు వేసి ఇస్తే ఇష్టంగా తింటారు. పిల్లలకు రోజూ 10 నుంచి 14 గంటల నిద్ర అవసరం. అది కూడా మధ్యలో ఎలాంటి ఆటంకం లేకుండా



ఉండాలి. రాత్రి నిద్ర పుచ్చే ముందు గోరు వెచ్చని నీళ్లతో స్నానం చేయించడం, లైట్‌గా మసాజ్ చేయడం, కొంతసేపు పుస్తకం చదివించడం వంటివి చేయాలి. సరిపడా నిద్రపోయే పిల్లలు అంత త్వరగా ఇన్ఫెక్షన్ల బారిన పడరు. యాంటీ బయాటిక్స్ త్వరగా పని చేస్తాయన్న మాట నిజమే. అయినా సరే, వాటికి దూరంగా ఉండాలి. ఎందుకంటే, అవి శరీరంలోని మంచి బ్యాక్టీరియాను పూర్తిగా తొలగిస్తాయి. దానివల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి తగ్గుతుంది.

# నైట్ షిఫ్ట్ చేస్తున్నారా? ఆరోగ్యం కోసం కచ్చితంగా పాటించాల్సిన రూల్స్ ఇవే!!

**చాలామంది ఐటీ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు రాత్రిళ్లు పని చేస్తూ ఉంటారు. ఇక నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు ఏం చేయాలి? ఏం చేయకూడదు? ఇప్పుడు తెలుసుకుందాం. నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్ర ఆపుకోవటానికి ఏది పడితే అది తినటం, తాగటం చేస్తుంటారు. కానీ అది మంచిది కాదు. అర్ధరాత్రి దాటిన తర్వాత నిద్ర వస్తుందని కాఫీలు, టీలు తాగకూడదు . దీంతో ఉదయం నిద్ర పోవడానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుంది. అంతేకాదు అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు శరీరం డీహైడ్రేట్ కాకుండా నీరు ఎక్కువగా తాగాలి . మజ్జిగ, జావా ఇలాంటివి తీసుకోవాలి. దీంతో శరీరం అలసి పోకుండా ఉంటుంది. నైట్ డ్యూటీ చేసే వాళ్ళు రాత్రివేళ మసాలాలు, కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు, కార్బోహైడ్రేడ్స్ ఎక్కువగా ఉండే ఆహారాలు తినకూడదు. ఒకవేళ రాత్రి సమయంలో తినాలి అనుకుంటే డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్స్, సలాడ్స్ వంటివి తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.**



హరిహర వీరమల్లు షూటింగ్ లో భారీ అగ్నిప్రమాదం...

ఉదయం, సాయంత్రం కాసేపైనా వ్యాయామం యోగా వంటివి చేస్తే శారీరక, మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉండదు.మద్యపానం అస్సలు మంచిది కాదు. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు మద్యం సేవిస్తే పని సరిగా చేయలేక ఒత్తిడితో ఇబ్బంది పడతారు.కాబట్టి జాగ్రత్త. ప్రతిరోజూ కాసేపు ఎండ తగిలేలా చూసుకోవాలి. శరీరానికి ఎండ తగలకుండా ఉంటే ఆరోగ్యం పాడవుతుంది. ఇక నైట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్రపోయే సమయాన్ని విభజించుకోవాలి. వాళ్ళు నిద్ర పోవాలి ఉదయం పూట నాలుగు గంటలు, మళ్లీ డ్యూటీ సమయానికి ముందు మరో రెండు మూడు గంటలు నిద్ర పోవాలి. నిద్ర పోవడానికి వీలుగా ఇంట్లో బెడ్ రూమ్ సిద్ధం చేసుకొని, కుటుంబ సభ్యులకు సహకరించవలసిందిగా ముందే చెప్పి పెట్టుకోవాలి.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101